సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com/leaderramanamurthy/
www.twitter.com/leaderramanamurthy/


సోమవారం • 4 ఫిబ్రవరి 2019 । సంపుటి : 21 సంచిక : 191 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

ఏపీలో కాంగ్రెస్ పరిసమాప్తం

కాంగ్రెస్‌కు కిషోర్ చంద్రదేవ్ గుడ్‌బై.. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు

నాడు ఇందిరాగాంధీ సైతం ప్రశంసించిన నేత.. కాంగ్రెస్ వర్గాల్లో గుబులు




V. KISHORE CHANDRA DEO
(Former Union Minister)

2nd February 2019

Dear Shri Rahul Gandhi ji,

I hereby tender my resignation from primary membership of the 'Indian National Congress'.

With Best Wishes

Yours Sincerely

(V.KISHORE CHANDRA DEO)

To,
Shri Rahul Gandhi
MP(LS)
President, AICC
12 Tuglak Road
New Delhi 110001.

Fort Kurupam, Distt. Vizianagaram, Andhra Pradesh - 535524

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కేంద్ర మాజీ మంత్రి, కురుపాం సంస్థానధీశులు వైరిచర్ల కిషోర్ చంద్ర సూర్యనారాయణదేవ్ కాంగ్రెస్‌కి గుడ్‌బై చెప్పారు. ఈమేరకు ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్‌గాంధీకి రాజీనామా లేఖ ఫ్యాక్స్ ద్వారా పంపించారు. పార్టీ క్రియాశీల సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్టు కిషోర్ ఆ లేఖలో పేర్కొన్నారు.అయితే ఈయన రాజీనామాకు గల కారణాలను మాత్రం తెలియచేయలేదు.దశాబ్ధాలుగా కాంగ్రెస్ పార్టీలోనే వుంటూ అనేక పదవులు చేపట్టి, గొప్ప రాజకీయవేత్తగా ఎదిగిన కిషోర్‌దేవ్ పార్టీకి రాజీనామా చేయడం జాతీయ స్థాయిలో చర్చనీయాంశం అయింది.రాష్ట్ర విభజన నేపథ్యంలో ఇప్పటికే రాష్ట్రంలో కాంగ్రెస్ తుడిచుకుపోయిన నేపథ్యంలో, ఈ సారి సార్వత్రిక ఎన్నికలపై కాంగ్రెస్ వర్గాలు ఆశలు చిగురిస్తున్న వేళ.. జాతీయ కాంగ్రెస్‌లో కీలకనేతగా వున్న ఏపికి చెందిన కిషోర్ దేవ్ రాజీనామా యావత్ కాంగ్రెస్ శ్రేణులను ఒక్కసారి ఉలిక్కిపాటుకు గురిచేసింది.పార్వతీపురం, ఆ తరువాత అరకు (ఎస్టీ రిజర్వుడు) లోక్‌సభ నుంచి దాదాపు ఆరేడు సార్లు పార్లమెంట్ సభ్యునిగా కిషోర్ ఎన్నికయ్యారు. రాజ్యసభ సభ్యునిగా కూడా పనిచేశారు. ఒక సారి కేంద్ర సహాయమంత్రి,కేంద్ర క్యాబినెట్ మంత్రిగా కూడా పనిచేశారు. దశాబ్ధాల కాలం కాంగ్రెస్ పార్టీలోనే వుంటూ మిగతా 2లో

దీని సిగతరగా.. సిక్కిం

కార్పొరేట్ తలదన్నేలా సర్కారు దవాఖానా



(ప్రత్యేక ప్రతినిధి)

తెల్లారిలేస్తే రకరకాల ప్రభుత్వ భవనాల డిజైన్లను పబ్లిష్ చేస్తూ, అదుగో భవ్యభవనం, ఇదుగో గిన్నీస్ నిర్మాణం, అల్లదుగో స్వర్గం అన్న తరహాలో పత్రికల్లో వార్తలు, గ్రాఫిక్ ఫోటోలు ప్రజలకు చూపిస్తుంటారు కదా... కేసీయార్ చెప్పే కొత్త సచివాలయం, కళాభారతి బొమ్మలు. చంద్రబాబు అమరావతి నిర్మాణాల బొమ్మలు ఎట్సెట్రా.. కానీ ఈ బొమ్మ చూడండి. గ్రాఫిక్ కాదు. ఇదేదో నారాయణ-చైతన్య కట్టిన కార్పొరేటు కాలేజీ కూడా కాదు. ఐటీ లేదా ఇంకేదో కార్పొరేటు భవనమో కూడా కాదు... పక్కా ప్రభుత్వ భవనం.. అదీ ప్రభుత్వ హాస్పిటల్ నిజం సగటు పేదవాడికి నిజంగా, నిజాయితీగా అక్కరకొచ్చే భవనం పదంతస్తుల భవనం ఇది దేశంలోకెల్లా రెండో అతి పెద్ద హాస్పిటల్ (ఎయిమ్స్ తరువాత... ఇది ఈరోజే రోగులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఉన్నది సిక్కింలో. అదీ మిగతా 2లో

శాశ్వత హైకోర్టుకు శంకుస్థాపన



అమరావతి: నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో ఏపీ హైకోర్టు శాశ్వత భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. హైకోర్టు శాశ్వత భవన సముదాయాలకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు హాజరయ్యారు. పూజా కార్యక్రమంలో పాల్గొని శిలాఫలకాన్ని రంజన్‌గొగొయ్ ఆవిష్కరించారు. మొత్తం 450 ఎకరాల్లో బౌద్ధ స్థూపాకృతిలో న్యాయనగరం నిర్మితం కానుంది. హైకోర్టు భవన నిర్మాణ విశేషాలతో కూడిన గ్యాలరీని సీజేఐ పరిశీలించారు.

ప్ర.ర.వే పదేళ్ల ప్రయాణం మరో పదేళ్ల ప్రణాళిక

రెండో రోజు చర్చాగోష్టిలో రచయితల సూచనలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక (ప్రరవే) నగరంలో రెండు రోజులు పాటు నిర్వహిస్తున్న వార్షిక సదస్సు రెండో రోజైన ఆదివారం ఏయూ హిందీ విభాగంలోని యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ సెమినార్ హాల్‌లో కొనసాగింది. ఈ సందర్భంగా 'ప్రరవే పదేళ్ల ప్రయాణం- మరొక పదేళ్ల ప్రణాళిక' అనే అంశంపై చర్చాగోష్టి జరిగింది. అధ్యక్షవర్గంగా కాత్యాయనీ విద్మహే, పి.రాజ్యలక్ష్మి (తెలంగాణ, ఏపీ, కార్యదర్శులు) వ్యవహరించగా, సమన్వయకర్తలుగా విష్ణుప్రియ, శాంతి ప్రబోధ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో సాహిత్య, ప్రజా సంఘాల ప్రతినిధులు, సాహితీకారులు, కళాకారులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన నాల్గో సమావేశంలో " భిన్న అస్తిత్వాలపై సాంస్కృతిక అణచివేత-సాహిత్య ప్రతిఫలనాలు' అంశంపై చర్చాగోష్టి జరిగింది. నల్లూరి రుక్మిణి అధ్యక్షతన జరిగిన ఈ సభ జరిగింది. అనంతరం 'స్త్రీల సాహిత్యంలో ప్రతిఫలించిన సాంస్కృతిక ఒత్తిళ్లు" మిగతా 2లో

ప్రముఖ జర్నలిస్ట్ వెంపలి మృతి



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్ : వెంపలి శివప్రసాద్ పాత్రికేయ రంగంలో పరిచయం అవసరంలేని గొప్పవ్యక్తి. ఆరు పదులు దాటిన వయసు, మూడు దశాబ్ధాలకు పైబడి సుదీర్ఘ పత్రికేయ అనుభవం ప్రసాద్‌ది. ఆయన కలం కదలించని రోజులేదు. అక్షరం గురించి ఆలోచించని క్షణం లేదు. తోటి జర్నలిస్టు లకు నిరంతరం స్ఫూర్తి. ఈనాడు పత్రికలో జర్నలిస్టుగా 1982లో జీవితాన్ని ప్రారంభించిన ప్రసాద్ ఆంధ్రజ్యోతి, వార్త, సాక్షి, లీడర్ తదితర పత్రికలలో జర్నలిస్టుగా పనిచేసి అన్ని వర్గాల ప్రజలలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. 36ఏళ్ల పాటు జర్నలిజాన్నే తన వృత్తిగా నమ్ముకున్న గొప్ప వ్యక్తి ప్రసాద్. ఆదివారం ఎన్టీఆర్ వైద్యాలయంలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.

వెంపలి పాత్రికేయ ప్రస్థానం...

వెంపలి పాత్రికేయ జీవితం ఈనాడుతో మొదలైంది. కాని దానికి ముందు ఆయన గొప్ప కవిగా కూడా పేరు ప్రఖ్యాతులుండేవి. కాని మిగతా 2లో

జగమే మాయ!



మన పార్టీ కొత్తస్లోగన్ సార్..!

గోవిందా.. గోవిందా...

తిరుపతిలో కిరీటాలు ఇంటి దొంగలే మాయం చేశారా ?



(ప్రత్యేక ప్రతినిధి)

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీనివాసుడి సోదరుడు గోవిందరాజస్వామి ఆలయంలోని కిరీటాలు శనివారం ఉదయం మాయమైన విషయం తెలిసిందే. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీనివాసుడి సోదరుడు గోవిందరాజస్వామి ఆలయంలోని కిరీటాలు శనివారం ఉదయం మాయమైన విషయం తెలిసిందే. తిరుపతి నడిబొడ్డున, రైల్వే స్టేషన్‌కు కూత వేటు దూరంలో ఉన్న ఈ ఆలయంలోని ఉత్సవమూర్తులకున్న మిగతా 2లో

ఇంజెక్షన్ చేసి జయరాం హత్య

రాకేష్‌రెడ్డే హంతకుడు



హైదరాబాద్ : కోస్టల్ బ్యాంక్ డైరెక్టర్ చిగురుపాటి జయరాం హత్య కేసు కీలక మలుపు తిరిగింది. ఇంజెక్షన్ చేసి జయరామ్‌ను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. ఆర్థిక లావాదేవీల్లో విభేదాలే హత్యకు కారణమని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. జయరామ్ హత్య మిగతా 2లో

సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | సోమవారం 4-2-2019

ఏపీలో కాంగ్రెస్ పరిసమాప్తం

(మొదటిపేజీ తరువాయి)

కరుడుగట్టిన కాంగ్రెస్ నేతగా ముద్రపడ్డారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా, రాజకీయ మేధావిగా కూడా ఈయనకు గుర్తింపు వుంది. నాడు భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ సైతం స్వయంగా కిషోర్‌ను అభినందించిన సందర్భం వుంది. మాజీ ప్రధానమంత్రులు ఇందిర, రాజీవ్, పీవీ నరసింహారావు,మన్మోహన్‌సింగ్ వంటి ఎందరో గొప్ప నేతలతో ఆయనకు ఎంతో సన్నిహిత సంబంధాలున్నాయి. సోనియాగాంధీ, ప్రస్తుత ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీకి కూడా కిషోర్ దేవ్ అంటే ప్రత్యేకమైన గౌరవం వుంది. పార్టీలో కూడా ఈయనకు సముచిత స్థానం వుంది. గతంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా కూడా వ్యవహరించారు. పార్టీలో అనేక కీలకమైన పదవులు కూడా చేపట్టారు. ఒక వైపు పార్లమెంట్‌సభ్యునిగా, మరో వైపు పార్టీ నేతగా ప్రతిభాపాటవాలు చాటిచెప్పి ప్రత్యేక స్థానాన్ని పొందారు. పార్లమెంట్ సభ్యునిగా,పలు కీలకమైన పార్లమెంటరీ కమిటీల్లో సభ్యునిగా, చైర్మన్‌గా వ్యవహంచారు. ఈసందర్భంగా అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా గిరిజనులకు సంబంధించి పలు అంశాలు అమల్లోకి వచ్చే విధంగా ఆయన కృషి చేశారు. కేంద్ర పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమశాఖా మంత్రిగా ఆయన గిరిజన సంక్షేమానికి, అభివృద్ధికి బాటలు వేశారు. ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్ర జిల్లాల్లో వైరిచర్ల కిషోర్ చంద్రదేవ్ అంటే ప్రత్యేకమైన స్థానం వుంది. నేటి రాజకీయనాయకులకు భిన్నంగా,నీతి,నిజాయితీతో వ్యవహరిస్తారని, చిత్తశుద్ధి గల రాజకీయాలకు ఆయన ప్రతిరూపమన్న వాదన వుంది. ముక్కుసూటిగల నేతగా పేరొంది. అవినీతి, అక్రమాలకు పాల్పడితే సొంత పార్టీవారిని సైతం నిలదీసే వ్యక్తిత్వం ఆయనది. గతంలో కేంద్రంలోను, రాష్ట్రంలోను కాంగ్రెస్ ప్రభుత్వాలే వున్నప్పటికీ, రాష్ట్రంలోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో విజయనగరం జిల్లా నుండి ప్రాతినిథ్యం వహించిన అప్పటి మంత్రులు బొత్స సత్యనారాయణ, శత్రుచర్ల విజయరామరాజు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారంటూ సొంత పార్టీవారని కూడా చూడకుండా కుండబద్దలు కొట్టినట్టు కిషోర్ ఢిల్లీ లెవిల్‌లో వారిపై ఫైర్ అయ్యారు. వైరిచర్ల వంటి నాయకులు మూలంగానే రాష్ట్రంలో కాస్తంతైనా కాంగ్రెస్ పార్టీ కనిపించేది. అయితే ఇప్పుడు తాజాగా కిషోర్ తీసుకున్న నిర్ణయంతో యావత్ కాంగ్రెస్ వర్గాల్లో కలవర పెడుతోంది. ఆయన స్వగ్రామమైన విజయనగరం జిల్లా కురుపాం పేలస్‌తో పాటు, పార్వతీపురం పట్టణంలో కిషోర్ అభిమానులు, కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసుకొని చర్చించుకుంటున్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయాల్లో కూడా కిషోర్ చంద్రదేవ్ రాజీనామా అంశంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

పట్టాలు తప్పిన రైలు.. ఆరుగురి మృతి

పాట్నా: బిహార్‌లో ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. సీమాంచల్ ఎక్స్‌ప్రెస్ రైలు హాజీపూర్ వద్ద పట్టాలు తప్పింది. తొమ్మిది బోగీలు పట్టాలు తప్పడంతో ఆరుగురు మృతిచెందారు. పలువురికి గాయల పాలైనట్లు సమాచారం. ఎస్8, ఎస్9, ఎస్10, బీ3(ఏసీ), ఒక జనరల్ బోగీ సహా మొత్తం తొమ్మిది బోగీలు పట్టాలు తప్పాయి.

దిక్కుతోచని స్థితిలో వైకాపా: చంద్రబాబు

విజయవాడ: "సంక్షేమ పండగతో నిన్న చరిత్ర సృష్టించాం. సంక్షేమ పండగను ఓర్వలేక వైకాపా అడ్డుపడేలా వ్యవహరిస్తోంది" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. తెదేపా నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "వైకాపా నాయకులకు గట్టిగా గుణపాఠం చెప్పాలి. మనం చేసే సంక్షేమంతో దిక్కుతోచని స్థితిలో వైకాపా ఉంది. మహిళల ఆత్మ గౌరవం దెబ్బతీసేలా వాళ్లు తప్పుడు వార్తలు రాస్తున్నారు" అని చంద్రబాబు చెప్పారు.

యాదికుండేలా యాదాద్రి శోభ

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రాభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ ఏడాది మార్చి చివరికల్లా ప్రధాన ఆలయ విస్తరణ పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న ఆలయ అభివృద్ధి ప్రాధికార సంస్థ (యాడా) ఆ మేరకు ప్రణాళికలతో ముందుకెళ్తోంది. కొండపై 2.33 ఎకరాల విస్తీర్ణంతో స్వయంభువుల సన్నిధి, మాడ వీధితో కలిపి 4.33 ఎకరాల విస్తీర్ణంలో ఆలయ ప్రాకార విస్తరణ పనులు జరుగుతున్నాయి. యాదాద్రి అభివృద్ధి పనులను ఆదివారం ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా పరిశీలించనున్నారు.

దీని సిగతరగా.. సిక్కిం

(మొదటిపేజీ తరువాయి)

మరో విశేషం.గ్యాంగ్టక్కు 3 కిలోమీటర్ల దూరంలో లో కట్టారు దీన్ని...నిజానికి ఇది వందేళ్ల చరిత్ర ఉన్న హాస్పిటల్, గ్యాంగ్టక్ మధ్యలోనే ఉండేది. దాన్ని షిఫ్ట్ చేశారిప్పుడు... ఇది 1002 పడకల హాస్పిటల్. యూజర్ ఛార్జీలు, మన్నూమశానం ఏమీ ఉండవు. మొత్తం ఉచిత వైద్యం.. 15 ఎకరాల్లో 1261 కోట్లు పెట్టి కట్టారు... రెక్టర్ స్కేలుపై 8 రికార్డయ్యే భూకంపాన్ని కూడా తట్టుకునేలా మెటీరియల్ వాడారు. అదీ అసలైన విశేషం. జనరల్, సర్జికల్, స్పెషాలిటీ విభాగాలకు అదనంగా 23 ఆపరేషన్ థియేటర్లు.. ఒకేసమయంలో రన్ అయ్యేలా.. గ్లోబల్ స్టాండర్డ్స్ డయాగ్నిసీస్ యంత్రాలు... గ్యాంగ్టకకు 3 కిలోమీటర్ల దూరం ఉంటుంది కదా, ప్రభుత్వమే 8 బస్సులు వేసింది. ఇవి నిర్విరామంగా సిటీకి, ఈ హాస్పిటల్ కూ మధ్య తిరుగుతుంటాయి. ప్రస్తుతానికి 47 మంది స్పెషలిస్టు డాక్టర్లు, 261 మంది నర్సులు ఉన్నారు. 3 లేదా 4 రెట్లకు పెంచబోతున్నా రుట. మన అంతర్జాతీయ కార్పొరేటు వైద్య హబ్ హైదరాబాదులో అక్కడక్కడా చూస్తుంటాం కదా... కొన్ని హాస్పిటల్స్ వద్ద రోగుల అటెండెంట్లు రోడ్డు డివైడర్ల మీద పడుకుని ఉన్న సీన్లు... ఈ సిక్కిం హాస్పిటల్ వద్ద రోగుల అటెండెంట్ల కోసం ఏకంగా 119 బెడ్స్ యాత్రి నివాస్ కడుతున్నారు... మీల్స్ కూడా దొరుకుతుంది. గ్యాంగ్టక్లో ఉన్న వసతి సదుపాయాలు రాకుండా ఇది అదనం... అప్పుడే అయిపోయిందా..? లేదు. మరో మూడేళ్ల ప్లాన్ కూడా ఉంది... ఓ మెడికల్ కాలేజీ, పిల్లల హాస్టళ్లు, హాస్పిటల్ స్టాఫ్ క్వార్టర్లు, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్... సూపర్... మన ప్రభుత్వ హాస్పిటల్లో ఉన్నట్టు అవినీతి గనుక లేకుండా చేస్తే.. ఈ సిక్కిం హాస్పిటల్ సూపరో సూపరు... అప్పులు తెచ్చి, వేల కోట్లను వోట్ల కోసం ప్రజలకు పప్పుబెల్లాలుగా పంచిపెట్టే సంక్షేమ విధాతలు, ప్రదాతలూ... ఓసారి ఈ హాస్పిటల్ వైపు పరికించండి...

గోవిందా.. గోవిందా...

(మొదటిపేజీ తరువాయి)

మూడు కిరీటాలు మాయమైనట్లు శనివారం సాయంత్రం అధికారులు గుర్తించారు. సుమారు 1300 గ్రాములు బరువున్న విలువైన వజ్రాలు పొది గిన కిరీటాలు కన్పించడం లేదని దర్యాప్తులో తేలింది. గోవిందరాజస్వామి ఉత్సవ మూర్తులకు రోజూ సాయంత్రం వీధి ఉత్సవం నిర్వహిస్తారు. ప్రత్యేక రోజుల్లో స్వామితోపాటు అమ్మవార్లను అలంకరించి ఊరేగిస్తారు. ఈ ఉత్స వమూర్తులకు వివిధ వజ్రాభరణాలతో కూడిన ఆరు పురాతన కిరీటా లున్నాయి. వాటిని సాధారణ రోజుల్లో మూలవిరాట్టుకు సమీపంలోనే ఉం చుతారు. శనివారం ఉదయం సుప్రభాతసేవ సమయంలో కనిపించిన కిరీటాలు తర్వాత మాయమైనట్లు టీటీడీ విజిలెన్స్‌కు చెందిన ఓ మహిళా కానిస్టేబుల్ గుర్తించి అధికారులను అప్రమత్తం చేశారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు కిరీటాలను పర్యవేక్షించే సిబ్బంది, అర్చకులను ఆలయానికి పిలిపించారు. ఎస్పీ అన్బురాజన్, టీటీడీ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారి గోపినాథ్‌జెట్టి, జేఈవో పోలా భాస్కర్ గోవిందరాజస్వామి ఆలయానికి చేరుకుని అర్చకులు, సిబ్బందిని ఆరా తీశారు. మూడు కిరీటా లు కన్పించడం లేదని ప్రాథమికంగా గుర్తించారు. విలువైన ఆభరణాలు ఎప్పుడు మాయమయ్యాయి? ఇతర అంశాల గురించి మాత్రం అధికారులు గుంభనంగా ఉన్నారు. మరోవైపు, ఈ చోరీలో ఆలయ సిబ్బందికి ప్రమేయం ఉన్నట్టు అనుమానిస్తున్నారు. వారి సహకారంతోనే కిరీటాలు మాయమైనట్టు భావిస్తున్నారు. అలాగే, భక్తులకు సైతం ఇవి అందుబాటులోనే ఉండటం వారి పాత్రపై కూడా అనుమానం వ్యక్తం మవుతోంది. దొంగలు పడి దోచుకెళ్లారా? లేక, ఇంకేమైనా జరిగిందా? అన్నదానిపై విచారణ ప్రారంభిం చిన అధికారులు సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

కీలక ఆధారాలు లభ్యం

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో కిరీటాల మాయం ఘటనపై పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశాయి. ఈ కేసులో ఇప్పటికే కొన్ని ఆధారాలను సేకరించినట్టు తెలుస్తోంది. కిరీటాల మాయం వెనుక ఇంటి దొంగల పనే ఉన్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. ఆలయ సిబ్బందే కిరీటాలు మాయం చేసి ఉంటారన్న కోణంలో విచారణ జరుపుతున్నట్టు సమాచారం. ఆలయంలోని సీసీ ఫుటేజీని పరిశీలించిన పోలీసులకు పలు కీలక ఆధారాలు లభించినట్లు తెలుస్తోంది. సాయంత్రం 5.40 గంటల నుంచి 6 గంటల మధ్యప్రాంతంలో కిరీటాలు చోరీ అయినట్టు పోలీసులు గుర్తించారు. చోరీ జరిగిన సమయంలో ఆలయంలో అర్చకులు బాలాజీ దీక్షితులు, శ్రీనివాసులు ఉన్నట్లు తెలుస్తోంది. చోరీ జరిగిన ప్రదేశంలో సీసీటీవీ కెమెరా ఒకటి పని చేయడం లేదని గుర్తించారు. కిరీటాల మాయం కచ్చితంగా ఇంటి దొంగల పనేనని పోలీసులు అనుమా నిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా ఆలయ ప్రాంగణంలో మరోసారి డాగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించింది.

2011లోనూ..

టీటీడీ ఆలయాల్లో గతంలో కూడా పలుమార్లు నగలు మాయమయ్యాయి. 2011లో తిరుపతిలోని కోదండ రామస్వామి ఆలయంలోనూ నగల అపహరణ జరిగింది. ఈ కేసులో ఇప్పటికీ కూడా విచారణ కొనసాగుతూనే ఉంది. అప్పట్లో ఆలయ ప్రధాన అర్చకుడే నగలను తాకట్టు పెట్టినట్టు అధికారులు నిర్ధారించారు. అంతేకాదు తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో సైతం గతంలో నగలు మాయమయ్యాయి. టీటీడీ ఆలయాల్లో వరుసగా జరగుతున్న నగల మాయంపై భక్తుల్లో ఆందోళన నెలకొంది. సరైన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్లే నగలు మాయమవుతున్నాయంటూ భక్తులు ఆరోపిస్తున్నారు.

ఇంజెక్షన్ చేసి జయరాం హత్య

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్‌లోనే జరిగినట్లు అనుమానిస్తున్నారు.జయరామ్ హత్య కేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. కుక్కలను చంపడానికి వాడే ఇంజెక్షన్ ఇచ్చి జయరామ్‌ను హత్య చేసినట్లు గుర్తించారు. ఇంజెక్షన్ ప్రభావంతో 10 నిమిషాల్లోనే ఆయన శరీరం విషపూరితమైనట్లు సమాచారం. మృతదేహం గుర్తించడానికి 24 గంటల ముందే హత్య జరిగినట్లు అనుమానిస్తున్నారు. హత్య కేసులో జయరాం మేనకోడలు శిఖా చౌదరి, ఆమె మిత్రుడిని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. జయరాం హత్య, ఆర్థిక వివాదాలు, నగదు బదిలీ హైదరాబాద్‌లోనే జరిగినట్లు సమాచారం. ఈ కేసు కృష్ణా జిల్లా నుంచి హైదరాబాద్ బదిలీ అయ్యే అవకాశం ఉన్నట్లు కూడా తెలుస్తోంది. గతనెల 31న రాత్రి కృష్ణాజిల్లా నందిగామ సమీపంలో కారులో జయరాం మృతిచెందినట్లు పోలీసులు గుర్తించిన విషయం విదితమే. అక్కడ లభించిన ఆధారాలు, పోస్టుమార్టం ప్రాథమిక నివేదిక ఆధారంగా హత్యగా తేల్చారు. ఊపిరాడకుండా చేసి జయరామ్‌ను హత్య చేసినట్లు, విషప్ర యోగం జరిపినట్లు తేలింది. జయరామ్‌ను ముందుగానే హత్యచేసి కారులో తరలించినట్లు స్పష్టమవుతోంది.

రాకేశ్‌రెడ్డి హంతకుడు: నాలుగురోజుల క్రితం జరిగిన కోస్టల్ బ్యాంకు డైరెక్టర్, ఎన్నారై చిగురుపాటి జయరాం (55) హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న రాకేశ్‌రెడ్డిని పోలీ సులు అరెస్టు చేశారు. రూ.4.5 కోట్ల వ్యవహారంలో జయరాంను రాకేశ్ హత్య చేసినట్టు నిర్ధారణకు వచ్చినట్టు పేర్కొన్నారు. జయరాం, రాకేశ్ విజ యవాడ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న సమయంలోనే ఈ హత్య జరిగినట్టు పోలీసులు వెల్లడించారు. హత్యను ప్రమాదంగా చిత్రీకరిచేందుకు రాకేశ్ యత్నించాడని తెలిపారు. రాకేశ్‌కు సహకరించిందెవరో తేలాల్సి ఉందని అన్నారు. ఈకేసులో జయరాం మేనకోడలు శిఖా చౌదరి పాత్రపై పోలీ సులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

తాత్కాలిక భవనం ప్రారంభం

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక భవనాన్ని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్ ఆదివారం ప్రారంభించారు. సీఆర్‌డీఏ పరిధిలో నేలపాడులో నిర్మించిన ఈ తాత్కాలిక భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో సుప్రీంకోర్టులోని తెలుగు న్యాయమూర్తులు జస్టిస్ నూతలపాటి వెంకటరమణ, జస్టిస్ లావు నాగేశ్వరరావు, జస్టిస్ రామయ్యగారి సుభాష్‌రెడ్డి, ఏపీ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చాగరి ప్రవీణ్‌కుమార్, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ తొట్టతిల్ బి.రాధాకృష్ణన్‌లతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పలువురు న్యాయమూర్తులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఇక, హైకోర్టు తాత్కాలిక భవనం నుంచి కార్యకలాపాలు ఎప్పుడు ప్రారంభమవుతాయన్న విషయంపై ఇంతవరకూ పూర్తి స్పష్టత లేదు. ఫిబ్రవరి 15 అనంతరం ఈ భవనం నుంచి హైకోర్టు కార్యకలాపాలు ప్రారంభించవచ్చు. హైకోర్టు తాత్కాలిక భవనం ప్రారంభోత్సవం నేపథ్యంలో గట్టి నిఘా ఏర్పాట్లు చేశారు.

షర్మిల కేసులో నిందితుడు అరెస్టు

హైదరాబాద్ : వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోదరి షర్మిలపై సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర, అభ్యంతకరమైన పోస్టుల కేసులో హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. యూట్యూబ్‌తో పాటు పలు వెబ్‌సైట్లలో అప్‌లోడ్ చేసి దాదాపు 60 పోస్టులపై తీవ్ర అసభ్యకర కామెంట్లు చేసిన ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం వేముల గ్రామానికి చెందిన పెద్దిశెట్టి వెంకటేశ్వరరావును గుంటూరులో శనివారం అరెస్టు చేశారు. నిందితుడిపై ఐపీసీ సెక్షన్ 509, 67(ఎ) ఐటీ యాక్ట్‌తో సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మరికాసెట్లో నిందితుడిని మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచనున్నారు. అసలు సూత్రదారుల పాత్రపై విచారించేందుకు నిందితుడిని కస్టడీ కోరే అవకాశాలు ఉన్నాయి. నిందితుడు గుంటూరులోని ఆర్‌వీఆర్ కాలేజీలో ఎంసీఏ చదువుతున్నాడు.

రోడ్డెక్కనున్న ఎలక్ట్రిక్ బస్సులు!

హైదరాబాద్: దేశంలో ప్రప్రథమంగా ప్రజా రవాణాలో ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెట్టిన ఘనత నగరానికి దక్కనుంది. ఈ నెల 5 నుంచి ఇవి రోడ్డెక్కనున్నాయి. ఇందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మొదటి విడతలో నగరానికి చేరిన 40 బస్సుల్లో మియాపూర్-2 డిపోకు 20, కంటోన్మెంట్ డిపోకు 20 బస్సులు కేటాయించారు. ఇప్పటికే నగర దారులపై ప్రయోగాత్మకంగా నడిపి పరిశీలించారు.

ఇప్పుడు కాకపోతే.. ఇంకెప్పుడు!

ట్విట్టర్‌లో ఉత్తరకోస్తా యువత పైవిధంగా హ్యాష్‌ట్యాగ్‌ల పేరుతో ఒక ఉద్యమాన్ని మొదలుపెట్టారు. తప్పనిసరిగా విశాఖకు జోన్ ప్రకటించి తీరాల్సిందేనంటూ నినాదాలు, నిరసనలతో హోరెత్తిస్తున్నారు. వేర్వేరుగా బృందాలుగా ట్విట్టర్ ఆర్మీలుగా మారి.. ప్రధాని, రైల్వేమంత్రి, ఎంపీలు, ఏపీ సీఎం, అలాగే పార్టీ ప్రముఖుల ట్విట్టర్ ఖాతాలకు తమ ఆవేదనని ట్యాగ్ చేస్తున్నారు. ఒకరకంగా చెప్పాలంటే ఈ ఉద్యమం తీవ్రరూపం దాల్చుతుందనే చెప్పాలి.

మరో పదేళ్ల ప్రణాళిక

(మొదటిపేజీ తరువాయి)

అంశంపై డాక్టర్ వాడ్రేవు వీరలక్ష్మీదేవి ప్రసంగించారు. కుల, సాంస్కృతిక సవాళ్లు- సాహిత్యం" అంశంపై డాక్టర్ కాసిం, ' మత సాంస్కృతిక సవాళ్లు- సాహిత్యం' అంశంపై ఖాదర్ మొహియుద్దీన్, 'ఆదివాసీ మహిళ జీవన సంస్కృతి సాహిత్యం' అంశంపై ఉకె. రామకృష్ణదొర ప్రసంగించారు. సమన్వయకర్తగా తాయమ్మ కరుణ, సమతారోష్ని వ్యవహరించారు. కాగా మధ్యాహ్నం ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రరవే జాతీయ సమన్వయకర్త భండారు విజయ అధ్యక్షతన నిర్వహించారు. జాతీయ కోశాధికారి రెహన, కుప్పిల పద్మ, ఎమ్మెస్కే కృష్ణజ్యోతి, వాసిరెడ్డి నవీన్, మానస ఎండ్లూరి , అరసం,విరసం, జనసాహితి, సాహితీ స్రవంతి, వికాసం, మంజీరా రచయితల సంఘం, తెలంగాణ రచయితల సంఘం, ఉత్తరాంధ్ర రచయితలు, కళాకారుల వేదిక, తెలంగాణ రచయితల వేదిక, సాహితీ మిత్రులు, కథా సాహితి, శ్రీకాకుళం సాహితి, స్నేహ కళా సాహితీ, వెలుగు సాహితీ సాంస్కృతిక సంస్థ, యువ స్పందన, కృష్ణా జిల్లా రచయితల సంఘం, మనోజ్ఞ సాహిత్య సాంస్కృతిక అకాడమీ,



చైతన్య వేదిక, సహజ సాంస్కృతిక సంస్థ, పెన్నా రచయితల సంఘం, సాహిత్య సురభి, వరంగల్ రచయితల సంఘం, గోదావరి సాహితీ మిత్రులు, శ్రీలేఖ సాహితి, మిత్ర సాహితి, మొజాయిక్ ఫౌండేషన్,స్ఫూర్తి సాహితి సమాఖ్య, ఉటుకూరి లక్ష్మీకాంతమ్మ పీఠం, గుంటూరు జిల్లారచయితల సంఘం, నవ్యాంధ్ర రచయితల సంఘం,పలువురు కవులు, రచయితలు, సాహితీ ప్రియులు,నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

వార్షిక సదస్సుకు సహకారం

రెండు రోజులు పాటు నగరంలో నిర్వహించిన "పదేళ్ల ప్రరవే" కార్యక్రమం నిర్వహణకు పలువురు ప్రముఖులు, కళాభిమానులు, రచయితలు సహరించారు. పుస్తకాల పురుగులు గ్రూపు, సంస్కృతి గ్లోబల్ స్కూల్, ఎమెస్కోరైటర్స్ అకాడమీ చైర్మన్ వి.వి. రమణమూర్తి,గురుదక్షిణ బ్యాచ్ విద్యార్థులు, సావిత్రీబాయి పూలే ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్,క్రెడియా (విశాఖపట్నం),పేరిచర్లలక్ష్మీకాంతమ్మ, శివలక్ష్మీపార్వతి, యలవర్తి రాజేంద్రప్రసాద్, మండపాక కామేశ్వరరావు, సతీష్‌రెడ్డి తమ సహాయ,సహాకారాలు అందించారు. ఆద్యంతం ప్రజా స్వామిక రచయిత్రుల (ప్రరవే) వేదిక విజయవంతం అయింది.

ప్రముఖ జర్నలిస్ట్ వెంపలి మృతి

(మొదటిపేజీ తరువాయి)

చాలా మంది అతన్ని ఈనాడు ప్రసాద్‌గా గుర్తింపులోకి వచ్చారు. ఆయన పైన పేర్కొన్నట్లు చాలా పత్రికల్లో పనిచేశారు. అనేక పత్రికల్లో పనిచేస్తున్న ఎంతో మంది ఆయన శిష్యులు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో నేటికీ వెలుగుతున్న ఎందరో పాత్రికేయ ప్రముఖులు శివప్రసాద్‌కు సహచారులు, స్నేహితులు. ఈ యుగానికి శ్రీశ్రీ ఒక్కడేనని శ్రీశ్రీ తనకు తానే ప్రకటించుకోవడం పట్ల ప్రసాద్ ఇష్టపడ్డారు. తెలుగు భాషపట్ల అంత ఆరాధన. ఇలా చెప్పుకుంటూ పోతే పుస్తకాలు రాయాలి. ప్రసాద్ ఎప్పుడూ కవిత్వానికి, జర్నలిజానికి సంబంధాలుండవచ్చునని కాని కవిత్వం ఏ రోజు జర్నలిజం స్థాయికి దిగజారిపోకూడదని, ఎందుకుంటే బాహ్య ప్రపంచంలో జర్నలిస్టుగా బ్రతికిన అంతరంగంలో ఎప్పుడూ కవిగానే జీవించాడు. అలాంటి వ్యక్తికి అక్షర నివాళి తప్ప ఇంకేమి అర్పించలేము.

ప్రముఖుల సంతాపం...

సీనియర్ జర్నలిస్టు వెంపలి శివ ప్రసాద్ మరణానికి మాజీ మంత్రులు దాడి వీరభద్రరావు, కొణతాల రామకృష్ణ, లీడర్ పత్రికా సంపాదకులు వీవీ రమణమూర్తి, ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, విశాఖజిల్లా రైతు సమాఖ్య అధ్యక్షులు దాడి రత్నాకర్, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు, కొణతాల వెంకటరావు, డాక్టర్ కేకేవీఏ నారాయణరావు, సీపీఎంపార్టీ పట్టణ కార్యదర్శి ఎ.బాలకృష్ణ, సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి వైఎన్ భద్రం, బీజేపీపార్టీ పట్టణ అధ్యక్షులు కోలపర్తి శ్రీనివాసరావు, ప్రజా సంఘాల నాయకులు ప్రసాద్ కుటుంబానికి తమ ప్రగాడ సానుభూతి తెలిపారు.

జర్నలిస్టులు ప్రగాడ సంతాపం...

అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రాపర్తి వెంకటరావు, మళ్ల భాస్కరరావు, మద్దాల రాంబాబు, పెంటకోట సీతారాం, ఆడారి సాంబశివరావు (దేవకీ), మద్దాల కృష్ణ, ఎంకేఆర్ ఆంజనేయులు, దాడి వెంకటరావు, గంటా గోవింద్, మాదేటి వెంకటరమణ కన్న అప్పారావు, కాంద్రేగుల వెంకటరమణ, తదితరులు ప్రసాద్ కుటుంబానికి తమ ప్రగాడ సానుభూతి తెలిపారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం సిటీ

పెదగంట్యాడ మండలం అదర్శ గ్రౌండ్ వుడా కాలనీ నుండి రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు ప్రవేశ పెట్టిన దివ్య దర్శన యాత్ర బస్సును గాజువాక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసంవు సహాయ సహకారంతో విశాఖ అర్బన్ జిల్లా కార్యదర్శి దొడ్డి రమణ ప్రారంభించారు

– న్యూస్‌లీడర్, గాజువాక.



విశాఖపట్నం | సోమవారం 4-2-2019

డాగ్ షో అదుర్స్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: వైజాగ్ కెనాన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన వైజాగ్ డాగ్ షో 2019 ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఎంవిపి కాలనీ ఆళ్వార్దాస్ స్టేడియంలో జరిగిన అతిపెద్ద డాగ్ షో మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, గీతం యూనివర్సిటీ చైర్మన్ భరత్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివా సరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది విజయం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు. అలాగే వీధి కుక్కల సంరక్షణకు ఒక స్థలం కేటాయించేందుకు చర్యలు చేపడుతామన్నారు. ఎమ్మెల్యే గణేష్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి డాగ్ షో ద్వారా మంచి కల్చర్ ఏర్పడుతుందన్నారు. గీతం చైర్మన్ భరత్ మాట్లాడుతూ డాగ్ యజమాని పట్ల ఎంతో విశ్వాసం కలిగి ఉంటాయి అన్నారు. ఒక స్నేహితుడిగా ఉంటాయన్నారు. కార్యక్రమ నిర్వాహకులు అసోసియేషన్ సెక్రటరీ ఎమ్‌డీ భాషా మాట్లాడుతూ విశాఖతో పాటు ఉత్తర తూర్పు పశ్చిమ గోదావరి ప్రాంతాలు ఒరిస్సా నుంచి సుమారు 780 డాగ్‌లు, 50 జాతులకు చెందినవి ప్రదర్శనలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన ప్రదర్శనలో అన్ని జాతుల డాగ్ షో, డాగ్ ఫ్యాషన్ షో, వివిధ ప్రదర్శనలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. అలాగే పెంపుడు కుక్కలు పెంచే విధానం, వాటి కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. సాయంత్రం గీతం చైర్మన్ గీతం భరత్ విజేతగా నిలిచిన డాగ్‌లకు ట్రోఫీలు అందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పెద్ద సోములు, ప్రతినిధులు మృణాలిని (మిని), ప్రకాష్, రాధాకృష్ణ, సునీత, వీఈటీ ఎక్స్‌ప్రెస్ సునీతరావు, స్మార్ట్‌సిటీ ప్రతినిధి రాజానంద్, తదితరులు పాల్గొన్నారు.





మత్స్యకార కులాల మధ్య చిచ్చు పెడితే సహించేది లేదు

వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా గురువులు



జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న కోలాగురువులు, వైసీపీ నాయకులు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ మత్స్యకారుల సమస్యలు పరిష్కరిం చకపోవడమే కాకుండా, తమలో తమకు చిచ్చుపెట్టేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్ర బాబునాయుడు ప్రయత్నిస్తే సహించేది లేదని వైఎస ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా గురువులు హెచ్చరించారు. తమకు తగు న్యాయం చేయాలని కోరుతూ జీవీఎంసీ ఎదురుగా వున్న గాంధీ విగ్రహానికి, ఎల్ఐసీ కార్యాలయం వద్ద వున్న అంబేద్కర్ విగ్రహానికి మత్స్య కారులు వినతి పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా కోలా గురువులు మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు 'జయహో బిసి సదస్సు'లో వరాలు కురిపిస్తూ కార్పొరేషన్‌లు ఇస్తామ వాగ్దానాలు చేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న మత్స్యకా రులు అందరికీ అనకుండా కేవలం అగ్నికులక్షత్రి యులు, వహ్నికుల క్షత్రియులకు కార్పొరేషన్‌లు ప్రకటించడంతో పాటు, ,ఎస్సీ ఎస్టీలలో చేర్చుతా ననడం పేర్కొన్నప్పటికీ, మత్స్యకారులను మాత్రం విస్మరించారన్నారు. ఈ సామాజిక అసమానతలు ఎప్ప టి నుంచో తమ వాడ బలిజలు,మిగతా ఉపకులాలపై చూపిస్తూ తమను హీనాతిహీ నంగా చూస్తున్నార న్నారు. వైఎస్ఆర్‌సీపీ నగర మహిళా అధ్యక్షురాలు గిరికిన గౌరీ మాట్లాడుతూ మత్స్యకా రులను ఎస్టీల్లో చేర్చాలంటూ చాలా కాలంగా పోరాడుతు న్నప్పటికీ, చంద్రబాబు పెడచెవిన పెడుతు న్నారన్నారు. ముఖ్య మంత్రి మత్స్యకారులకు సంజాయిషీ ఇవ్వా లని డిమాం డ్ చేశారు.

వాడబలిజలు,ఇతర ఉపకులాలకు సము చిత స్థానం కల్పిస్తూ సాంప్రదాయ మత్స్యకారులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బడే రామారావు, వీరుపల్లి రాజ శేఖర్, వాడపల్లి వాసు వసుపల్లి జానకి రామ్ మూగి శ్రీనివాసరావు,మైలుపిల్లి శ్రీనివాసరావు, చీకటి రమేష్, కంబాల షణ్ముఖరావు, బండ ప్రకాష్,గుంటు మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలి : సీఐ



ఎన్ఏడీ న్యూస్‌లీడర్: రౌడీషీట్ కలిగిన రౌడీషీటర్ల సత్ప్రవర్తన కలిగి ఉం డకపోతే వారిపై చర్యలు తప్పవని కంచరపాలెం పోలీస్ స్టేషన్ సీఐ భవానీ ప్రసాద్ పేర్కొన్నారు .ఈ మేరకు ఆదివారం కంచరపాలెం పోలీస్ స్టేషన్ లో రౌడీషీటర్లకు అవగాహన కల్పించారు .నేర కార్యకలాపాలను అడ్డుకట్ట వేయడానికి పోలీస్ అధికారులు నూతన మార్గాలు అన్వేషిస్తున్నమన్నారు .పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీలు, గూండాలను వెంటాడుతున్న తమ సిబ్బంది తమదైనశైలిలో బార్లపై పికీటింగ్ ప్రారంభించమని , ఇక చెవు లకు పోగులు, చేతులకు కడియం,విచిత్ర తరహాలో జుట్టు, గడ్డాలు పెం చుకుని తిరిగే యువకులు, నిరంతరం గుంపులుగా కూర్చుని మందుకొ ట్టే వారిని అదుపులోకి తమదైనశైలిలో విచారిస్తామన్నారు .తమ సిబ్బంది కంటికి అనుమానాస్పదంగా కనబడినవారిని బార్లలో నుంచి నేరుగా ఆయా పోలీస్‌స్టేషన్లు, లేక సీసీబీ కార్యాలయానికి తీసుకెళ్లి విచారిస్తామని పేర్కొ న్నారు. కప్పరాడ కంచరపాలెం బర్మా క్యాంపు పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు బార్ అండ్ రెస్టారెంట్‌లపై దాడులకు, పాల్పడిన వారిపై తగు చర్యలు తప్పవన్నారు . ఈ మేరకు కౌన్సెలింగ్‌కు శ్రీకాంచుట్టినటు అయన పేర్కొన్నారు .

చంద్రన్న బీమా అందజేత



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: జీవీఎంసీ 25వ వార్డులో ఇటీవల ప్రమా దవసాత్తూ జీవీఎంసీ డ్రైనేజీలో పడి మృతి చెందిన వ్యక్తి కుటుం బానికి చంద్రన్న బీమా పథకం కింద రూ.5 లక్షల చెక్కును ఎమ్మెల్యే అంద చేశారు. ఈమేరకు పాతపోస్టాఫీసు ప్రాంతానికి చెందిన మృతుడు భార్య సూరాడ జ్యోతికి రూ.5లక్షల చెక్కును దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యుడు వాసుపల్లి గణేష్‌కుమార్ ఆదివారం అందజేసారు.ఈ కార్య క్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తక్షణం సమస్యలు పరిష్కరించాలి



భీమునిపట్నం, న్యూస్‌లీడర్ : జనసేన, సీపీఐ, సీపీఎం పార్టీలు ఆదివారం ఉదయం తగరపువలస జంక్షన్‌లో జూట్‌మిల్లు, తాగునీరు, స్థానిక సమస్యలపై జనసేన, సీపీఐ పార్టీలు ఒక రోజు నిరాహార దీక్షలు నిర్వహిం చారు. ప్రభుత్వం తక్షణమే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ భీమిలి నియోజక వర్గం సమన్వ యకర్త ఆల్విర్‌రాయ్, సీపీఐ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

అమరావతిలో అగ్రిగోల్డ్ బాధితుల దీక్షను విజయవంతం చేయండి

వైసీపీ విశాఖ పార్లమెంట్ అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ అధ్యక్షుడు కృష్ణంరాజు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ అగ్రిగోల్డ్‌బాధితులకు న్యాయం జరిగేవంతవరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని,ఇందులో భాగంగా సోమవారం అమరావతి అసెంబ్లీ ముందు వైఎస్సార్‌సీపీ ఒక రోజు దీక్షను పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు వైసీపీ పార్లమెంట్ అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ అధ్యక్షుడు కృష్ణంరాజు వెల్లడించారు. ఇందుకు సంబంధించి వివరాలు తెలియచేసేందుకు ఆయన తన కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయచేస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, అధికారం లోకి వచ్చాక తమ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు గురించే చూసుకున్నాడు తప్పా, ప్రజలు , బాధితులను పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వం సాయం చేస్తుందని నాలుగున్నరేళ్లుగా ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న అగ్రిగోల్డ్ బాధితులను ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. వారిని మరింత ఇబ్బందులు పెట్టే విధంగా కార్యాలయాలు చుట్టూ తిప్పించుకున్నారన్నారు. బాధితుల సమస్యల పరిష్కారానికి పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియోజకవర్గాల వారీగా అగ్రిగోల్డ్ బాసట కమిటీ వేశారని, తద్వారా పోరాటాన్ని మరింత ఉధృతం చేసినట్టు తెలిపారు. గత రెండు నెలలుగా తాము బాధితుల పక్షానపోరాటం సాగిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలోనే సీఐడీ విభాగం అగ్రిగోల్డ్ సంస్థకు సంబంధించిన బినామీ ఆస్తులైన 151 ప్రైవేట్ ఆస్తులున్నాయని గుర్తించినట్టు ఆయన తెలిపారు.వాటిని ప్రభుత్వ ఆదేశాలతో వేళం వేసి బాధితులకు పంచుతామని చెప్పారు.గతంలో అసెంబ్లీ సాక్షిగా వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు సమాధానంగా సీఎం చంద్రబాబు రాష్ట్రంలో 19 లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులున్నారని తెలియచేశారని, గత నాలుగు నెలల కిందట 10 లక్షల మందే ఉన్నారని చెబుతున్నారన్నారు. అగ్రిగోల్డ్ బాధితులు బ్యాంకుల్లో డిపాజిట్ చేసిన 19 లక్షల పైగా అకౌంట్స్ ఉన్నాయన్నారు. అధికారపార్టీకి చెందిన బినామీలు ఈ వ్యవహారంలో చక్రం తిప్పుతున్నారని, బాధితుల ఉసురుపోసుకొని, అధికారాన్ని అడ్డంపెట్టుకొని పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం అండతో బరితెగించి వ్యవహరిస్తున్నారన్నారు. అగ్రిగోల్డ్‌కు సంబంధించి మొత్తం ఆస్తులను వెలికితీయాలని, తక్షణమే బాధితులకు తగు న్యాయం చేయాలని కృష్ణంరాజు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో నగరంలోని పశ్చిమ, తూర్పు, ఉత్తర నియోజకవర్గాల అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ అధ్యక్షులు దాడి సత్యనారాయణ, మొల్లి అప్పారావు, పీ.బాబ్జి, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు అరబిందో ఫార్మా కార్మిక పాదయాత్ర



పాదయాత్ర చేస్తున్న కార్మికులు

శ్రీకాకుళం, న్యూస్‌లీడర్: శ్రీకాకుళం జిల్లా, పైడి భీమవరం పారిశ్రామిక ప్రాంతంలోని అరబిందో ఫార్మా ఫ్యాక్టరీ కార్మిక దీర్ఘ పాదయాత్ర మొదటి రోజు ముగిసింది. రెండో రోజు ఆదివారం కూడా గ్రామాలు, మండల కేంద్రాలలో ప్రజాదరణ పొందుతూ పాదయాత్ర సాగింది. రణస్థలం మండల కేంద్రంలో వ్యాపార కూడళ్లలో మూడు చోట్ల స్థానిక ప్రజలని ఉద్దేశించి ప్రసగించారు. పౌరహక్కుల సంఘం బృందం అరబిందో పాదయాత్రని కలిసింది. చిలక చంద్రశేఖర్, వేలంగి చిట్టిబాబు, నంబూరి శ్రీమన్నారాయణ, రఘురామ్‌లతో కూడిన సీఎల్‌సీ బృందం రణస్థలం కేంద్రంలో పాదయాత్రకి సంఘీభావం ప్రకటించింది. కార్మికులని ఉద్దేశించి సీఎల్‌సీ తరపున సౌహార్ద సందేశం ఇచ్చారు. దారిలో కార్మిక గ్రామాల ప్రజల ఆదరణ విశేషంగా లభించింది. భోజనాలకి అవసరమైన వంట సామాగ్రి, దినుసులు, కూరగాయలు వగైరా కార్మిక గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా అందిస్తున్నారు. దారిలో ఎదురైన గ్రామాల్లో బిగ్గరగా నినాదాలిస్తూ, మధ్యలో పాటలు పాడుతూ, వాటికి కార్మికులందరూ కోరస్ ఇస్తూ, కొందరు నృత్యాలు కూడా చేస్తూ ముందుకు సాగే పాదయాత్ర ప్రజలని ఆకర్షించుకుంది. ప్రజలే నిజమైన న్యాయ నిర్ణేతలు! సమాజమే వాస్తవ న్యాయస్థానం! రేపటి సమరశీల పోరుకి నిజమైన వెన్నెముక! ఈ అవగాహనతో తలపెట్టిన పాదయాత్ర ప్రకటిత లక్ష్యం నెరవేరుతుందని, ప్రజల అండదండలు విశేషంగా లభించడం అందుకు ఒక నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అరబిందో ఫార్మా లిమిటెడ్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి (ఐఎఫ్‌టియు) ఎస్.అప్పలనాయుడు, ఐఎఫ్ఐయు రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేశ్వర్లు, యూనియన్ అధ్యక్షులు, ఐఎఫ్ఐయు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం




విశాఖపట్నం, న్యూస్‌లీడర్: నేరాలు నియంత్రణలో సీసీ కెమెరాల కీలకపాత్ర పోషిస్తున్నాయని వన్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఉమాకాంత్ అన్నారు. ఆదివారం శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాలలో సిసి కెమెరాలు ఉపయోగించడం వల్ల చాలా లాభాలు ఉన్నాయని ఆయన వివరించారు. ఈ సంస్థ అధ్యక్షుడు ఎస్ అప్పారావు, శ్రీనివాస్, సభ్యులు డిఎస్ అగర్వాల్, సిహెచ్ పోతురాజు, జి కోదండరాం, భానోజీరావు, అప్పలకొండ, ఉమాదేవి, భవాని, నాగలక్ష్మి, సుజాత, లక్ష్మి, సావిత్రి, అచ్యుత, నారాయణమ్మ, ఎంఎస్ హక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారంశెట్టి బాలసాహిత్య పురస్కారాలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: స్థానిక నార్ శెట్టి బాలసాహిత్య పీఠం ఆధ్వర్యంలో ఆదివారం పౌర గ్రంధాలయంలో బాలసాహిత్య పురస్కార ప్రదానోత్సవం జరిగింది. పీం అధ్యక్షులు ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బెహరా భాస్కరారావు,బొందెల నాగేశ్వరరావు, కోన లాగ వెంకట ఆంజనేయులు,దూరి వెంకటరావు,బండకాడి అంజయ్య,రాయప్రోలు వామనమూర్తి,కిలపర్తి దామినాయుడు, విశాలాక్షి, సాయిబాబా,శాంతా భాస్కర్‌లకు గౌరవ సాహిత్య పురస్కారాలను పొట్లూరి పరికృష్ణ,కొల్లూరు స్వరాజ్యం, వాంద్రంగి కొండలరావులు అందజేసారు.



దేవాదాయ శాఖ సలహా దారుగా నియమితులైన చెరువు రామకోటయ్యని ఆదివారం పెదవాల్తేరులోని శ్రీ కరకచెట్టు పోలమాంబ ఆలయ కల్యాణ మండపంలో బ్రాహ్మణ సంఘాలు ఘనంగా సన్మానించాయి.

–న్యూస్‌లీడర్, విశాఖపట్నం.

నిర్వాసిత గ్రామ ప్రజలకు న్యాయం చేస్తాం

ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక, న్యూస్‌లీడర్ : స్థానిక ఏపీ ఐఐసి గ్రామ ప్రజలకు పూర్తి స్థాయిలో న్యాయం చేసేందుకు అన్నివిధాలా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం ఎపిఐఐసి నిర్వాసితులకు ఇంటి జాగాల నిమిత్తం కేటాయించిన స్థలాల్లో లేఅవుట్ ఏర్పాటు చేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 1962 సంవత్సరంలో ఎపిఐఐసి స్థానిక వడ్లపూడి, ఫికిర్ తకియా, తుంగ్లాం, తోకాడ, జగ్గరాజు పేట గ్రామాల నుండి స్థల సేకరణ నిర్వహించారని గుర్తు చేసారు. నిర్వాసితులకు 52 ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎడు గ్రామాలకు చెందిన ప్రధాన సమస్యగా ఏళ్ళ తరబడి పెండింగ్‌లో ఉందని తెలిపారు. ఎన్నో ఎళ్ళుగా ఎదురు చూస్తున్నా ఎపిఐఐసి నిర్వాసితుల కుటుంభాలకు ఇప్పటికీ న్యాయం జరగక పోవడం దారుణంగా ఉందని తెలిపారు. తాను ఎపిఐఐసి నిర్వాసితులకు న్యాయం చెయ్యాలని ఆనేక మార్లు అధికారులను కలవడం జరిగిందని తెలిపారు. వడ్ల పూడి, ఫకిర్‌తకియాకు 7.30 ఎకరాలు, జగ్గరాజు పేటకు 15 ఎకరాలు, తోకాడకు 17 ఎకరాలు, తుంగ్లాంకు 14 ఎకరాల స్థలాన్ని కేటాయించారని తెలిపారు. నిర్వాసితులకు 60 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చేందుకు లేఅవుట్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని తెలిపారు. సుమారు 2 వేలమంది కుటుంబాలకు న్యాయం జరగనున్నదని ఆయన తెలిపారు. కొంతమంది కోర్టులకు వెళ్ళి అభివృద్ధిని ఆపాలని చూస్తున్నారని మంచి పద్ధతి కాదని తెలిపారు. గ్రామంలో ఉన్న ఎపిఐఐసి నిర్వాసితులు ఆగ్రామంలో కూర్చోని నిజమైన నిర్వాసితులగుర్తించి జాభితాను తయారు చెయ్యాలని తాను సూచించినట్లు ఆయన తెలిపారు. తన నిధులనుండి 40 లక్షల రూపాయలు వెచ్చించి లేఅవుట్ ఏర్పాటుకు పనులు ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదెపా నాయకులు బొండా జగన్, పలుగ్రామాలకు చెందిన ఎపిఐఐసి నిర్వాసితులు, జీవియంసి అదికారులు పాల్గొన్నారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పల్లా

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఎడిటోరియల్

పంచాంగం
శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, హేమంత ఋతువు, పుష్య మాసం, బహుళ పక్షం
పుష్య అమావాస్య రా. 2-33 వరకు
శ్రవణం (మర్నాడు సూ.ఉ.ముందు) తె.6-02 వరకు
వర్జ్యం ఉ. 7-26 నుండి 9-14 వరకు
దు.ము. మ. 12-30 నుండి 1-21 వరకు
పు.దు.ము మ. 2-46 నుండి 3-40 వరకు
రా.కా.ఉ. 7-46 నుండి 9-23 వరకు

విశాఖపట్నం
సోమవారం 4-2-2019

నవ్విపోదురు గాక..

మూడేండ్లుగా రైతుల ఆత్మహత్యల సంఖ్య చెప్పకుండా దాచిపెట్టింది మోడీ సర్కార్. అంకెలు దాచవచ్చు. రైతుల ఆందోళన దాగదు కదా! గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో రైతులమీద కాల్పులు జరిపింది. ఢిల్లీ పొలిమేరలో నీటి ఫిరంగులు, టియర్ గ్యాస్, లాఠీచార్జీలు ప్రయోగించింది. రైతుల ప్రాణాలు బలిగొన్నది. ఇప్పుడు ఎన్నికల తరుణంలో రైతుకు ఏడాదికి ఆరువేలు నగదు సాయం ప్రతిపాదించింది. నిత్యజీవితావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటాయి. ప్రపంచ మార్కెట్‌లో అతి తక్కువ ధరలున్న సమయంలో మనదేశంలో పెట్రోలు, డీజిల్ ధరలు అత్యధికంగా పెంచింది. పేదల నుంచి మధ్యతరగతి వరకు అందరి జేబులకు చిల్లులు పెట్టింది. ఇప్పుడు మధ్యతరగతికి పన్ను రాయితీ, అసంఘటిత కార్మికుల పెన్షన్ పెంపు లాంటి పథకాలను ఎరగా వేసింది. ఘనంగా చెప్పుకున్న రైతు బీమావల్ల అన్నదాతలకు మేలు జరగలేదని పార్లమెంటరీ కమిటీ తేల్చింది. రైతులు రూ.42వేల కోట్లు ప్రీమియం చెల్లించగా కేవలం రూ.33వేల కోట్లు మాత్రమే పరిహారంగా చెల్లించారు. మిగిలిందంతా ప్రయివేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు లాభంగా కట్టబెట్టారు. జన్‌ధన్ ఎకౌంట్లలో జనం జమచేసింది రూ.85వేల కోట్లు కాగా, వారికి ఓవర్ డ్రాఫ్టు రూపంలో ఇచ్చింది కేవలం రూ.340కోట్లు. స్టార్ట్ అప్స్ ఒక డొల్ల అని తేలిపోయింది. 82శాతం మంది లబ్దిదారులకు బెనిఫిట్ అందలేదని గణాంకాలు వెక్కిరిస్తున్నాయి. ప్రసంగమంతా అబద్ధాల కూర్పుగా సాగింది. మోడీ పాలనలో దేశం వేగంగా అభివృద్ధి చెందుతున్నదన్నారు. ఈ ప్రభుత్వ గణాంకశాఖ లెక్కల ప్రకారమే పారిశ్రామికాభివృద్ధి దిగజారింది. తయారీరంగం స్తంభించింది. పెద్దనోట్ల రద్దు తర్వాత భారతదేశం అభివృద్ధి వెనుకపట్టు పట్టిందని ప్రపంచబ్యాంకే తేల్చింది. విదేశీ పెట్టుబడులు బాగా పెరిగాయని చెప్పుకున్నారు. ఇందుకు భిన్నంగా ప్రభుత్వ, ప్రయివేటు పెట్టుబడులన్నీ కలిపితే 14ఏండ్ల కనిష్టానికి పడిపోయాయని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) స్పష్టం చేసింది. అభివృద్ధి అంటే కొత్త ఉద్యోగాలు సృష్టించటం అన్నారు బడ్జెట్ ప్రసంగంలో. కానీ జరిగిందేమిటి? నాలుగున్నర దశాబ్దాల కాలంలో ఇప్పుడే నిరుద్యోగం తారాస్థాయికి చేరిందని నేషనల్ శాంపుల్ సర్వే తేల్చింది. కేంద్ర ప్రభుత్వ లేబర్ బ్యూరో సర్వేలో కూడా ఇదే బట్టబయలైంది. అజీంప్రేమ్‌జీ యూనివర్సిటీ బృందం అధ్యయనంలో అనేక కొత్త కోణాలు బయటపడ్డాయి. మోడీ పాలనలోనే నిరుద్యోగం గరిష్ఠస్థాయికి పెరగటంతోపాటు పురుషులకన్నా మహిళల్లోనూ, అగ్రవర్ణాల యువతకన్నా ఎస్సీ, ఎస్టీ, బీసీలలోనూ నిరుద్యోగం ఎక్కువగా ఉన్నదని నిగ్గుదేలింది. ప్రయివేటీకరణ ఫలితంగా రిజర్వేషన్లు నిరుపయోగమైన ఫలితమిది. పెద్దనోట్ల రద్దు తర్వాత తొలి ఏడాదిలోనే నలభైలక్షల ఉద్యోగాలు ఊడిపోయాయని అఖిల భారత ఉత్పత్తిదారుల సంఘం నివేదిక చెబుతోంది. గతేడాది ఒక్క సంవత్సరంలోనే కోటీ పదిలక్షల మంది ఉద్యోగాలు ఊడిపోయాయని సీఎంఐఈ ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ముందుంచిన నివేదికల ప్రకారమే దేశంలో 60లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఇక కొత్త ఉద్యోగాలు ఎక్కడిస్తున్నట్టు? అవినీతి నిర్మూలించామని చెప్పుకున్నారు. రాఫెల్ కుంభకోణం, విజయమాల్యా, లలిత్‌మోడీ, నీరవ్‌మోడీ లాంటి మోసగాళ్ళు పారిపోయిన తీరుచూస్తే నవ్విపోదురు గాక... అన్నట్టున్నది. బ్యాంకులను మోసగించిన కేసులు ఈ నాలుగేండ్లలో నాలుగురెట్లు పెరిగాయని రిజర్వు బ్యాంకు చెప్పింది.

మోడీ మాస్టర్ స్ట్రోక్... బౌండరీ దాటుతుందా..!!

ప్రధాని నరేంద్రమోడీ ఓటమిని అంగీకరించని నైజం కలిగిన నాయకుడు. ఆయన రాజకీయ జీవితం ప్రత్యక్షమైనా, పరోక్షమైనా విజయాల పూలబాటగానే సాగింది. బీజేపీలో యువజన విభాగంలో ఉన్న మోడీని గుజరాత్ పంపించి పరిస్థితిని చక్కబెట్టమని అప్పటి బీజేపీ పెద్దలు వాజ్‌పేయి, అద్వానీ కలసి నిర్ణయం తీసుకున్నారు. మరి, మోడీ సమర్ధత వారికి ముందే తెలిసి అలా చేశారనే అనుకోవాలి. అప్పటికి బలంగా గుజరాత్‌లో ఉన్న కాంగ్రెస్‌ను పక్కకు నెట్టి కేశూభాయ్ సర్కార్‌ను విజయపథంలో నడిపించిన ఘనత మోడీది. ఇప్పటికి ఆరు పర్యాయాలు అక్కడ అప్రతిహతంగా గెలుస్తూ వచ్చిన బీజేపీకి మోడీ ఒక్కరే సారధి. అటువంటి మోడీ కేంద్రంలో ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఇక్కడ ఒక్క టెర్మ్‌తోనే తన పరుగును ఆపలేరు, అది అసాధ్యం కూడా. అందువల్ల ఆయన మరిన్ని ఎక్కువ టెర్మ్‌లు దేశాన్ని ఏలేంచందుకు సుదీర్ఘకాలమైన ప్రణాళికను రచించుకునే వచ్చారనుకోవాలి. ఆ విధంగా చూసుకుంటే రేపటి ఎన్ని కలలో మోడీ విజయభేరీ మోగించేందుకు అవసరమైన సామగ్రిని రెడీ చేసి పెట్టుకునే ఉంటారు. అందులో ఓ అస్త్రమే నిన్నటి దేశ బడ్జెట్. ఈ బడ్జెట్ ఓ ట్రయిలర్ మాత్రమేనని, రానున్నది పెద్ద సినిమావేనని బీజేపీ పెద్దలు చెబుతున్నారంటే మోడీ రాటుతేలిన వ్యూహాల కు పదును బాగా పెడుతున్నారనే అనుకోవాలి. ఇదే తీరున మోడీ మాస్టర్ స్ట్రోకులు ఇస్తూ పోతే విపక్షం క్లీన్ బౌల్డే మరి.



ప్రదాని నరేంద్ర మోడి మాస్టర్ బాటింగ్ చేశారా? సిక్సర్ కొట్టారా? కేంద్ర బడ్జెట్ తాత్కాలిక బడ్జెట్ అయి నప్పటికీ, ఆయన ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు దేశ వ్యాప్తంగా సంచలనంగా మారాయి. దాదాపు అన్ని వర్గా లవారిని ఆకట్టుకునే రీతిలో బడ్జెట్ సాగడం ఈసారి ప్రత్యేకతగా భావించాలి. రాజకీయ నేతల విమర్శలు తప్ప,సామాజిక,ఆర్ధిక వేత్తల నుంచి ఈసారి బడ్జెట్ పై పెద్దగా విమర్శలు రాలేదు. ప్రధానంగా ఉద్యోగులకు ఐదు లక్షల రూపాయల వరకు ఆదాయ పన్ను లేకుం డా తీసుకున్న నిర్ణయం అత్యధికులను ఆకర్షిస్తుంది. దేశంలో మధ్య తరగతివారిలో ఎక్కువ మంది వేతన జీవులే ఉంటారు. కోట్లాది మందికి ఇది ఉపశమనం కలిగిస్తుంది.నిజానికి ఇప్పుడు ఉన్న పరిస్థితిలో నగరాల లో, పట్టణాలలో నివసించేవారు ముప్పై,నలభై వేల రూపాయలు సంపాదించుకున్నా, ఇంటిలో ఖర్చులకు ఇబ్బంది కరమైన పరిస్థితే.ప్రదానంగా విద్య,వైద్యం వంటివాటికి

వ ం న
దేశంలో అత్యధిక వ్యయం అవు తోంది. ఆరోగ్యశ్రీ వంటి స్కీములు వచ్చినా, మధ్య తరగతివారికి లభిస్తున్న ఊరట అం తంతమాత్రమే. అలాంటి సమయంలో ప్రభుత్వం రెండున్నర లక్షల ఆదాయం దాటిత పన్ను కట్టవలసి రావడం వారందరికి ఆవేదన కలిగించే విషయమే. అలాంటి పరిస్థితిలో ఆదాయపన్ను పరిమితిని ఐదు లక్షల రూపాయలకు తీసుకు వెళ్లడం ముదావహం. అలాగే రైతులకు ఆరువేల రూపాయల చొప్పున బ్యాంకులలో వేయాలన్న ఆలోచన రావడం కూడా మంచిదే. రుణమాఫీ వంటి సాధ్యం కాని హామీలకన్నా, ఇది బెటర్ అవుతుంది.దీనికి ఆద్యుడు వైఎస్ ఆర్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి అని చెప్పవచ్చు. 2017లో రుణమాఫీకి ప్రత్యామ్నాయంగా జూన్ లో ఖరఫ్ మొదలయ్యే టైమ్ లోనే రైతులకు 12500 రూపాయల చొప్పున పెట్టుబడి సాయం ఇస్తామని పార్టీ ప్లీనరీలో నవరత్నాల పథకంలో బాగం ప్రకటించారు. అప్పుడు అంతా ఇది కుదురుతుందా అనుకున్నారు. టిడిపి వారు అయితే వ్యంగ్యాస్త్రాలు సందించారు. కాని ఆ తర్వాత కాలంలో అదే పదకాన్ని కొద్ది మార్పులతో తెలంగాణ ముఖ్యమంత్రి కెసి ఆర్ రైతు బంధు పేరుతో ప్రకటించి రెండు విడతలుగా ఎకరాకు నాలుగు వేల రూపాయల చొప్పున రైతుల ఖాతాలలో జమ చేయించారు. అది పెద్ద హిట్ అయింది. దాంతో ఆయా రాష్ట్రాలు దీనిపై ద ృష్టి పెట్టాయి. జార్ఖండ్, పశ్చిమబెం గాల్, ఒడిషా రాష్ట్రాలు ఇప్పటికే అమలులోకి తేగా, ఏపి ప్రభుత్వం కూడా ఆ ఆలోచనలోకి వచ్చింది. ఈ నేప ధ్యంలో ప్రదాని మోడీ దేశ వ్యాప్తంగా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ పేరుతో ఆరువేల రూపాయల పథకం ప్రకటింప చేశారు. ఇది ఓట్లు కోసం ప్రకటించిన పథకం అని కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యానించారు. ఈ స్కీమ్ కే డెబ్బై ఐదువేల కోట్లు అవుతుం దని అంచనా వేశారు.అలాంటిది ఎఐసిసి అధినేత రాహుల్ గాందీ ప్రకటించిన స్కీములు రెండిటికి లక్షల కోట్లు వ్యయం అవుతాయి. ప్రతి ఒక్కరికి కనీస ఆదాయభద్రత పథకం ఇస్తామని ఆయన ప్రకటించారు. అలాగే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెండు లక్షల రూపాయల చొప్పున రైతులకు రుణమాఫీ చేస్తామని ఆయన అన్నారు. కనీస ఆదాయ భద్రత పథకానికి ఐదు లక్షల కోట్ల రూపాయల నుంచి ఏడు లక్షల కోట్ల వరకు వ్యయం అవుతుందని చెబుతున్నారు.మోడీ స్కీమ్ ఓట్ల కోసం అయితే రాహుల్ గాందీ స్కీమ్ ను ఏమంటారు. పైగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రాష్ట్రాలలో పది రోజులలో రెండు లక్షల రూపాయల చొప్పున రైతుల రుణాలు మాఫీ చేస్తామని రాహుల్ చెప్పినా, అది ఇంతవరకు జరగలేదని వార్తలు వస్తున్నాయి.రాహుల్ ఒకరకంగా నిస్పృహలో ఇలాంటి పథకాలు ప్రకటిస్తున్నట్లుగా ఉంది.నిజమే మోడీ ,కాని మరెవరైనా ఐదేళ్ల పాలన తర్వాత ఇలాంటి పథకాలు ప్రకటించవలసి వచ్చిందంటే వారు కొంత బలహీనంగా ఉన్నారనే అర్ధం వస్తుంది.అలా అని ఇతర పార్టీలు రకరకాల స్కీములను ఎన్నికల హామీలుగా ప్రకటిస్తుంటే ప్రభుత్వంలో ఉన్న పార్టీలు చూస్తూ ఊరుకోవుకదా. అంతదాకా ఎందుకు.ఏపిలో రెండేళ్ల నుంచి జగన్ తన పార్టీ విధానాలని ప్రచారం చేస్తున్న స్కీములను చంద్ర బాబు కాపీ కొడుతున్నారా?లేదా అయినా నమ్ముతారా? లేదా అన్నది వేరే విషయం. అలాగే టిఆర్ఎస్ నేతలు కెటిఆర్ ,కవిత వంటివారు తమ స్కీమును మోడీ కాపీ కొట్టారని,అది కూడా సరిగా చేయలేదని వ్యాఖ్యానించారు. ఏది ఏమైనా మోడీ స్కీముల ప్రభావం దక్షిణాది లో కన్నా ఉత్తరాదిలో అధికంగా ప్రబావం చూపవచ్చని బావిస్తున్నారు.పైగా బిజెపికి యుపి, మధ్యప్రదేశ్ ,రాజస్తాన్,మహారాష్ట్ర,గుజరాత్ వంటి రాష్ట్రాలు అత్యంత కీలకంగా ఉన్నాయి. అక్కడ ఎక్కువ ఎమ్.పి సీట్లు గెలిస్తేనే మోడీ అధికారంలోకి రాగలరు.అందువల్ల ప్రధాని మోడీ సిక్సర్ కొట్టారు. అది క్రికెట్ గ్రౌండ్ దాటి ఆరు పరుగులు తెచ్చిందా?

లేక బౌండరీలో ఎవరైనా పట్టుకుంటారా అన్నది ఎన్నికలలో తేలుతుంది. .ఇప్ప టికైతే బిజెపిలో జోష్ కనిపిస్తుంటే, కాంగ్రెస్‌లో కాస్త ఫ్రస్టేషన్ కనిపించింది.అందుకే రాహుల్ గాంధీ రైతులకు రోజుకు పదిహేడు రూపాయల చొప్పున ఇచ్చి అవమానిస్తారా అని కొత్త సిద్దాంతం తెచ్చారు. అయితే ఎన్నికల ముందు కాకుండా,ఏడాది క్రితమే ఈ పదకాలు ప్రకటించి ఉంటే ఇవి ఎన్నికల కోసమే చేసిన జిమ్మిక్కులు అన్న అభిప్రాయం రాకుండా ఉండేది. వర్తమాన రాజకీయాలలో ఇలాంటి పరిణామాలుగా మారుతున్నాయి.స్థూలంగా చూస్తే మోడీ తన చేతిలో ఉన్న ప్రధాన ట్రంప్ కార్డును వాడారనుకోవాలి. అది ఎంత ఫలితాన్ని ఇస్తుందనేది ఎన్నికలలో తేలుతుంది.



ఓట్ల అకౌంట్ బడ్జెట్లు!!

ఎన్నికల్లో గెలవాలంటే... ఏం చేయాలి? అమలు సంగతి దేవుడెరుగు... ముందు హామీలు ఇచ్చేయా ల్సిందే. ఆ హామీలు అమలు సాధ్యమా? కాదా? అన్నది ఎంతమాత్రం చూసుకోవాల్సిన పని లేదు. ముందుగా హామీలిచ్చేసి... ఆ హామీలతోనే ప్రజలతో ఓట్లే యించుకుని తద్వారా అధికారం చేజిక్కించుకున్నాక అమలు సంగతి చూద్దాం అన్నది మన రాజకీయ నేతల భావన. ఈ భావనకు ఇప్పుడు కాలం చెల్లింది. ఇప్పు డంతా నయా మంత్రం. అదే ఇప్పటికిప్పుడే అమలు. అయితే ఇది విపక్షంలో పార్టీలకు సాధ్యం కాదు. అదే ఇప్పటికే అధికారంలో ఉన్న పార్టీలకు అయితే చాలా ఈజీ. నిజమే... ఈ తరహా కొత్త మంత్రానినికి తెర తీసిన ఘనత టీఆర్ఎస్ అధినేత తెలంగాణ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావుకే దక్కుతుందని చెప్పాలి. కొత్త రాష్ట్రం తెలంగాణలో తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కేసీఆర్... మలి దఫా కూడా అధికారాన్ని చేపట్టా ల్సిందేనని గట్టిగా అనుకున్నారు. ఆ క్రమంలోనే రైతు బంధు పథకం ఆయన మదిలో మెదిలింది. అనుకు న్నదే తడవుగా ఎన్నికలకు ఏడాది ముందుగా పథకాన్ని ప్రారంభించేసిన కేసీఆర్.... తొలి విడత నిధులను ఓ దఫా రైతుల ఖాతాల్లో వేసేసి... సరిగ్గా ఎన్నికలకు ముందుగా మలి దఫా నిధులను జమ చేసేశారు. ఇంకే ముంది... విపక్షాలన్నీ ఏకమైనా... ప్రజలంతా గులాబీ గుర్తుకేమ ఓట్లు వేసేశారు. ఫలితంగా రెండో దఫా కూడా కేసీఆర్ బంపర్ మెజారిటీతో గెలిచేశారు.అయితే అప్పటిదాకా ఈ తరహా కొత్త మంత్రం తెలియని నేతలంతా ఇప్పుడు ఇదే బాట పడుతున్నారు. ఈ కోవ లో ఇప్పటికే టీడీపీ అధినేత ఏపీ సీఎం నారా చంద్ర బాబునాయుడు చేరిపోతే... ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా చేరిపోయారు. మొత్తంగా ఎన్ని కల మంత్రం హామీలివ్వడం కాదని అమలు చేసి పారేయడమేనని తేటతెల్లమవుతోంది.

రాజకీయాలంటేనే అదో రొచ్చు. అలాంటి వాటి ల్లో విలువల్ని ఆశించటమా? నో.. నెవ్వర్ అన్నట్లుగా మాట్లాడే వారికి దన్నుగా నిలిచేలా మోడీ సర్కార్ వ్యవహరించింది. విలువల వలువలు విప్పదీయటం మోడీ మాష్టారికి కొత్త విషయమేమీ కాదు. రాష్ట్రాల్లో ఏ రీతిలో అయితే ఇష్టారాజ్యంగా వ్యవహరించే ముఖ్యమంత్రులు వచ్చేశారో.. ఇప్పుడు దేశ ప్రధాని సైతం అదే తరహాలో వ్యవహరించటం ఈ జాతి చేసుకున్న దురదృష్టంగా చెప్పక తప్పదు.రాష్ట్రాల్లో నైతికత లాంటి వాటికి ప్రాధాన్యత ఇవ్వకుండా.. తమకు తోచినట్లుగా వ్యవహరించే తీరును చూస్తుండేదే. తాజాగా మోడీ సర్కారు అదే తీరును బడ్జెట్ సందర్భంగా ప్రదర్శించి..

కోట్లాది మంది నోట మాట రాకుండా చేసింది. అం తలా మా మోడీ ఏం చేశాడమ్మా? ఊత్తనే మోడీపై విరుచుకుపడుతున్నారు అంటూ దన్నుగా దెప్పి పొడిచే బ్యాచులు చాలానే ఉన్నాయి. కానీ.. అలాంటి వారంతా పెద్దగా పట్టించుకోకపోవటం.. ఏం చేసినా అద్భుతం.. ఆమోఘం అంటూ కీర్తించే తీరుతో ప్రజాస్వామ్య వ్యవ స్థలు సిగ్గుపడేలా తాజా బడ్జెట్ కేటాయింపులు ఉన్నా యని చెప్పాలి. బడ్జెట్‌లో ప్రకటించిన రైతు సాయం విషయానికే వస్తే.. ఈ పథకాన్ని గడిచిపోయిన డిసెంబరు నుంచి అమలు చేస్తామని చెప్పటం చూస్తే.. రానున్న ఎన్నికల జిమ్మిక్కుల్లో భాగంగానే మోడీ సర్కారు ఈ నిర్ణయం తీసుకుంటుందని చెప్పాలి. సాంకేతికంగా చూస్తే.. మరో మూడు నెలలు అధి కారంలో ఉండే అవకాశం మోడీ ప్రభుత్వానికి ఉన్నా.. నైతికత యాంగిల్ లో చూస్తే మాత్రం ఈసీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన చేయటంతో ముగిసినట్లే. అంటే.. మహా అయితే ఇరవై రోజులు ఉన్నాయేమో.అంత స్వల్ప వ్యవధికి ప్రభుత్వం చేరుకున్న తర్వాత వార్షిక బడ్జెట్ మాదిరి వ్యవహా రించటం అభ్యంతరకరం. నాలుగుళ్లేగా పలు వర్గాల వారిని పట్టించుకోని మోడీ సర్కారు ఇప్పు డు మాత్రం వారి మీద వరాలు ప్రకటించటం చూస్తే.. నైతికతను నిట్ట నిలువుగా నరికేసిన



వైనం కొట్టొచ్చి నట్లుగా కనిపిస్తుందని చెప్పక తప్పదు. ఎన్నికల ముందు రకరకాల హామీలు, వరాలతో కూడిన బడ్జెట్‌తో ఒకరకంగా మోడీ దుష్టమైన సంప్ర దాయానికి తెరలేపాడు. ఆదాయపన్ను పరిమితి పెంపుతో సహా చాలా హామీలు తక్షణం అమలు కావు. ఈ ఏడాదికి పాత విధానంలో ఐటీఆర్ కు అప్లై చేసుకోవాల్సిందే. వచ్చే ఏడాది ఐదులక్షల వరకూ పరిమితి ఉండే విధానం అమల్లోకి రావొచ్చు. అయితే రేపు ఎన్నికల తర్వాత మళ్లీ మోడీ సర్కారే వస్తుందని నమ్మ కం ఏంటి? అనేది ఇక్కడ అసలైన ప్రశ్న.ఎన్నికల ముందు బడ్జెట్ కు సాధారణంగా పెద్ద ప్రాముఖ్యం ఉండేదికాదు. గతంలో యూపీఏ హయాం లో.. ఎన్నికల ఏడాది బడ్జెట్ గురించి కవరేజీ కూడా ఏదో నామమాత్రంగా ఉండేది. విధానపరమైన నిర్ణయాలు, వరాలు, మినహాయింపులు ఇచ్చేం దుకు అవకాశం ఉండేదికాదు కాబట్టి.. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ను ప్రవే శపెట్టేవారు. ఈసారి కూడా పేరుకు అయితే అలా గే చేశారు కానీ.. అడ్డగోలుగా హామీలు ఇచ్చేశారు. రేపు మళ్లీ మోడీ ప్రభుత్వం రాకపోతే ఈ హామీలన్నీ అమలు కావాలని రూలేమీలేదు! ఎన్నికల తర్వాత కొత్త ప్రభుత్వం ఏర్పడితే.. ఈ బడ్జెట్ ను పూర్తిగా పక్కన పెట్టవచ్చు! ఎలాగూ ఎన్నికల తర్వాత కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాకా మళ్లీ బడ్జెట్ ప్రకటన ఉండనే ఉంటుంది. కాబట్టి.. ఈ హామీలన్నీ గాలికిపోవచ్చు. ఈ హామీలన్నీ అమలు కావాలంటే మళ్లీ తమనే ఎన్నుకోవాలని బీజపీ వాళ్లు ప్రచారం మాత్రం చేసుకోవచ్చు.రైతులు అడు గుతున్నదేంటి.? నరేంద్ర మోడీ ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రతిపాదించినదేంటి.? సాధారణ ప్రజానీకం ఆశించి నదేంటి.? నరేంద్ర మోడీ ప్రభుత్వం బడ్జెట్ ద్వారా ఇచ్చిన ఉపశమనమేంటి.? ఆసాంతం బడ్జెట్‌ని తిలకిం చినవారికి, ఇదేదో మధ్యంతర బడ్జెట్‌లా అన్పించడం లేదు, పూర్తి స్థాయి బడ్జెట్ అనే భావనే కల్పిస్తోంది. ఆ లెక్కన చూస్తే, ఇది షరామామూలుగానే ఓ 'అంకెల గారెడీ' అన్పిస్తుంది. అసంఘటిత రంగ కార్మికుల కోసం ఓ అద్భుతమైన పథకాన్ని ప్రవేశపెట్టామని మోడీ సర్కార్ చెప్పుకుంటోంది. అరవయ్యేళ్ళ తర్వాత నెలకి 3 వేల రూపాయల చొప్పున పెన్షన్ వచ్చే పథకమిది. దీనికి నెల నెలా 55 రూపాయల నుంచి 100 రూపాయలదాకా చెల్లించాల్సి వస్తుంది కార్మికులు. ప్రమాద భీమా లక్షన్నర నుంచి 6 లక్షల వరకు పెంపు బాగానే వున్నా, నెలవారీ చెల్లింపులు.. పెన్షన్ల గోలేంటో మాత్రం ఎవరికీ అర్థం కావడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు సర్కార్ వృద్ధాప్య పెన్షన్లను 2 వేల రూపాయలకు పెంచింది. ఆ పెన్షన్లను ఇంకా పెంచే దిశగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్ని గుప్పిస్తోంది.

ఇప్పుడే పరిస్థితి ఇలా వుంటే, ఇంకో పదేళ్ళ తర్వాత వృద్ధాప్య పెన్షన్లు నెలకి 5 వేలకు చేరుకున్నా ఆశ్చర్యపోవా ల్సిన పని వుండదు. మరి, కేంద్రం ఎప్పుడో పాతికేళ్ళ తర్వాతనో, ముప్ప య్యేళ్ళ తర్వాతనో మూడు వేలు నెలకి ఇస్తామంటే, దానివల్ల ప్రయోజ నమేంటట.? రైతులకు పంట సాయం విషయానికొస్తే, ఒక్కో విడత 2 వేల రూపాయల చొప్పున మూడుసార్లు అంటే మొత్తం 6 వేలు, అదీ 5 ఎకరాల లోపు భూమి వున్నవారికి అందిస్తుందట మోడీ సర్కార్. ఆదాయపు పన్నుకి సంబంధించి ఆదాయ పరిమితిని ఐదు లక్షలకు పెంచడం ఒక్కటే నరేంద్ర మోడీ సర్కార్ తాజా బడ్జెట్‌లో ఊరటనిచ్చే అంశం. మొత్తం బడ్జెట్ అంతా ఎన్నికల తాయిలమేననుకోండి అది వేరే విషయం. అనారోగ్యంతో బాధప డుతూ బడ్జెట్ ప్రవేశపెట్టలేకపోయిన అరుణ్ జైట్లీ కూడా బడ్జెట్ అద్భు తంగా వుందని చెప్పేసుకుని, విపక్షాలపై విమర్శలు గుప్పించేశారంటే మోడీ సర్కార్ ఎంత అభద్రతా భావంతో కొట్టుమిట్టాడుతోందో అర్థం చేసుకోవచ్చు. ఈ పిల్లిమొగ్గలు ఇంకోసారి బీజేపీని అధికార పీఠమెక్కి స్తుందా.? బడ్జెట్ తాయిలాలు ఓట్లను రాబడ్తాయా.? వేచి చూడాల్సిందే.

–కొడుకుల శ్రీనివాస్

దిన ఫలాలు
సోమవారం 4-2-2019

మేషం: మిత్రుల నుంచి విలువైన సమాచారం అందుకుంటారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలే శ్రేయస్కరం. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

వృషభం: బంధువులతో ఏర్పడిన విభేదాలను పరిష్కరించుకుంటారు. పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి.

మిథునం: పాతబాకీలు వసూలవుతాయి. పనులలో విజయం సాధిస్తారు. సంఘంలో గౌరవం పొందుతారు. అరుదైన ఆహ్వానాలు అందుతాయి. లాభాలు పొందుతారు.

కర్కాటకం: కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. విందువినోదాలలో పాల్గొంటారు. వస్త్రాలను కొనుగోలు చేస్తారు.

సింహం: అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. మిత్రులతో ఏర్పడిన విబేధాలను పరిష్కరించుకుంటారు. ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

కన్య: వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఉద్యోగులకు స్థానచలనం. షేర్లు, భూముల క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ప్రముఖులను కలుసుకుంటారు.

తుల: వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలే శ్రేయస్కరం. దూరప్రాంతాల నుంచి అందిన వార్త ఆనందం కలుగజేస్తుంతుంది.

వృశ్చికం: ఊహించని విధంగా లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటారు. ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడతారు. ఋణ వత్తిడులు తీరి ఊరట చెందుతారు.

ధనుస్సు: కుటుంబ సమస్యల నుంచి బయటపడతారు. ప్రయత్నాలు లాభిస్తాయి. పనులలో విజయం సాధిస్తారు. మిత్రుల నుంచి కీలక సమాచారం అందుతుంది.

మకరం: ఋణ బాధలు కొంతవరకు తీరుతాయి. పూర్వపు మిత్రులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. తొందరపాటు తగదు.

కుంభం : చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. దూర ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. బంధువులతో ఆనందంగా గడుపుతారు. వస్తులాభం పొందుతారు.

మీనం: ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సాయంతో పూర్తిచేస్తారు. బంధువులతో ఏర్పడిన వివాదాలను పరిష్కరించుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు.

మహాభారతం

కర్ణుని కడతేర్చేందుకు కృష్ణార్జునుల పరుగు

తన గాండీవాన్ని ఇంకొకరికి అర్పించాల్సిందిగా ఎవరయినా ఆజ్ఞాపిస్తే ఆ మాట అన్న వ్యక్తి శిరస్సును ఖండిస్తానన్నది అర్జునుని శపథం. ఆ సంగతి తెలియక అర్జునుని గాండీవాన్ని కృష్ణునికి అందజేయమన్నాడు ధర్మరాజు. కృష్ణుడయినా కర్ణుణ్ణి చంపుతాడని ఆశపడ్డాడతను. పైగా అలంకార ప్రాయంగా గాండీవం ఎందుకు? కాల్చునా అన్నాడు. దాంతో అర్జునుని కోపం కట్టలు తెంచుకుంది. ధర్మరాజు శిరస్సు ఖండించేందుకు ఒరలో నుండి కత్తిని తీయబోయాడు. అది గమనించి అతన్ని వారించాడు కృష్ణుడు. అన్నగారి మీద కత్తి దూయడం పాపం అన్నాడు. ప్రతిజ్ఞ అని అర్జునుడు అంటే...ప్రతిజ్ఞాపాలన ఎలా చెయ్యాలో చెప్పాడు కృష్ణుడు. అప్పుడు ధర్మరాజును సమీపించాడు అర్జునుడు. ఇలా అన్నాడు."ధర్మనందనా! యుద్ధరంగంలో అనేక మంది శత్రువుల్ని చీల్చి చెండాడుతూ ఆగ్రహోదగ్రుడైన భీమసేనుడు నన్ను అనరాని మాటలంటే అనొచ్చు! భరిస్తాను. నువ్వు అనకూడదు. శత్రువుల్ని ఎదిరించలేక పలాయనం చిత్తగించి ఈ శిబిరంలో తలదాచుకున్న నీకు, నన్ను అనగలిగే అర్హత లేదు. అన్నానని కాదు, యుద్ధంలో ఒక్కరినయినా నువ్వు చంపగలిగావా? నకుల సహదేవులు నయం. అనేక మందిని హతమార్చారు. అయినా వారు కూడా నన్నెన్నడూ పల్లెత్తు మాట అనలేదు.తప్పు నీది! ద్యూతం మీది వ్యామోహంతో కౌరవులతో వైరం పెట్టుకున్నది నువ్వు. సామ్రాజ్యాన్ని కోల్పోయింది నువ్వు. ఘోరారణ్యం పాలయింది మాత్రం...మేము. దుర్భర దాస్యానికి నీతో పాటు మమ్మల్నీ గురి చేశావు. అయినా నీకింకా సిగ్గు లేదంటే... రాలేదంటే నిన్నేమనాలి? అసమర్థులు, పిరికివాళ్ళు నోరుపారేసుకోకూడదు. గ్రహి ంచుకో! అనేక కష్టాలు పడి యుద్ధం చేస్తోన్న వాళ్ళను నోటికొచ్చినట్టుగా మాట్లాడితే వూరుకోరెవరూ"ఊహించని పరిణామం అది. ధర్మరాజుకి నోట మాట కరవయింది. గుడ్లప్పగించి అర్జునుని చూస్తూ నిల్చున్నాడతను. అర్జునుడు అంతటితో ఆగలేదు. ఇంకా అనేక విధాలుగా ధర్మరాజుని నిందించాడు. నిందించి నిందించి ఆఖరికి దుఃఖాన్ని ఆపుకోలేక ఏడుస్తూ ఒరలో నుండి కత్తిని తీశాడు. తన కంఠాన్ని తానే




ఖండించుకునేందుకు ఉద్యుక్తుడయ్యాడు. వారిస్తూ అతని చేతిని పట్టుకున్నాడు కృష్ణుడు. "ఏంటిది అర్జునా? ఎందుకింతగా ఆవేశపడుతున్నావు" అడిగాడు. "అజాతశత్రువు ధర్మనందుణ్ణే అనరాని మాటలన్నందుకు నన్ను నేను శిక్షించుకుంటున్నాను""అందుకని ఆత్మహత్యకు పాల్పడతావా? సరే! ఓ పని చెయ్! నిన్ను నువ్వు విపరీతంగా పొగుడుకో! అది ఆత్మహత్యతో సమానమే! ఈ ఉపాయంతో అన్నను తిట్టిన పాపం పోగొట్టుకో" అన్నాడు కృష్ణుడు."నువ్వేలా చెబితే అలాగే కృష్ణా" అంటూ తనని తాను పొగుడుకోవడం ప్రారంభించాడు అర్జునుడు."ఆ ముక్కంటి శివుడు తప్పించి ముల్లోకాల్లో నాతో తూగగల వీరుడున్నాడా? లేడుగాక లేడు. రాజసూయానికి అపార ధనరాసులు తెచ్చిందెవరు? నేను కాదా? మహాప్రతాపవంతులు సంశప్తకులను ఎదిరించి వారిని అంతకలోకానికి పంపిందెవరు? నేనే! అవునా కాదా? అలాంటి నన్ను పట్టుకుని నిందిస్తావా? ఎదుటి వ్యక్తిని చూసి మాట్లాడడం నేర్చుకో" అన్నాడు అర్జునుడు. పరిపరి విధాల తనని తాను తెగ పొగుడుకోవడమే కాదు, ధర్మరాజుని తృణప్రాయంగా తీసి పారేశాడు. తమ్ముని ప్రవర్తన అంతు చిక్కక తల వంచుకున్నాడు ధర్మరాజు. అలా తల వంచుకుని నిలబడ్డ అగ్రజుని చూశాడు అర్జునుడు. "క్షమించు అగ్రజా" అంటూ అతని కాళ్ళ మీద పడ్డాడు."మహానుభావా! కారుకూతలతో నిన్ను అనేక రకాలుగా హింసించాను. వాటిని పట్టించుకోకు. నన్ను క్షమించు! నిజం చెబుతున్నాను. నేనెప్పుడూ నీవాణ్ణే" అన్నాడు అర్జునుడు."ఆదేశించు! యుద్ధరంగానికి వెళ్ళి ఆ కర్ణుని అంతు చూస్తాను. నేనో లేదంటే ఆ కర్ణుడో ఎవరో ఒకరే ఉంటారు ఇక భూమ్మీద" అన్నాడు అర్జునుడు. అర్థం కాలేదు ధర్మరాజుకి. అర్జునునిలో ఈ విపరీతాలేమిటా? అని ఆశ్చర్యపోయాడు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
5
విశాఖపట్నం
సోమవారం 4-2-2019

హామీలను నెరవేర్చిన ఘనత సీఎం చంద్రబాబుదే

ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ


అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
మహిళలను ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడే విధంగా డ్వాక్రా గ్రూపులను ఏర్పాటుచేసిన మహోన్నత నేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక ఎన్టీఆర్ గ్రౌండ్‌లో జీవీఎంసీ పరిధిలో గల 1,352 డ్వాక్రా సంఘాలకు 14కోట్ల 71లక్షల 40వేల రూపాయలను పసుపు కుంకుమ పథకం కింద అందజేసే చెక్కును ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, సతీమణి విజయలక్ష్మి మహిళా సంఘాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం


పసుపు కుంకుమ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

సహకరించకపోయినప్పటికీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చిన గొప్ప వ్యక్తి చంద్రబాబునాయుడు అని అన్నారు. డ్వాక్రా మహిళలకు రెండు సంవత్సరాల క్రితం పదివేల చొప్పున ఇవ్వడం జరిగిందని ఇప్పుడు మరో పదివేల రూపాయలను ఉచితంగా అందించడం జరిగిందని ఆయన అన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో ఇళ్లు, రేషన్‌కార్డులు, పింఛన్లులేని వారందరికి చంద్రబాబు సహకారంతో అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే పీలా అన్నారు. ముందుగా ఎమ్మెల్యే పీలాకు డ్వాక్రా సంఘాల మహిళలు హారతులు పట్టి పూలు చల్లి స్వాగతం పలికారు. స్వర్గీయ ఎన్టీఆర్‌కు పార్టీ నాయకులతో కలిసి ఘనంగా నివాళు లర్పించారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ కేకేవీఏ నారాయణరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు, మళ్ల సురేంద్ర, డాక్టర్ సత్యవతి, బీఎస్ఎంకే జోగినాయుడు, కొణతాల వెంకటరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, పలకా సత్యనారాయణ, కోట్ని ఉమ, కోట్ని బాలాజీ, కోట్ని రామకృష్ణ, పెద్ద సంఖ్యలో మహిళలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలు

అనకాపల్లి మండలంలో...
ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల హామీలో లేనప్పటికి మహిళలను రెండవసారి ఆదుకునే విధంగా పసుపు కుంకుమ కింద మరో పదివేలు ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ఆదివారం రేబాక, మార్టూరు సీహెచ్ఎన్ అగ్రహారం, శంకరం, భట్లపూడి, గొలగాం, గోపాలపురం, అక్కిరెడ్డిపాలెం, మారేడుపూడి, కొత్తూరు, సత్యనారాయణపురం, పిసినిగాడ, సంపతిపురం, వేట జంగాలపాలెం గ్రామాలలో జరిగిన పసుప కుంకుల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీలా మాట్లాడుతూ పింఛన్లు రెట్టింపు చేసిన ఘనత దేశంలోనే ఎక్కడాలేదన్నారు. ప్రస్తుత పరిస్థితులపై అధ్యాయనం చేసి పింఛన్లను రెట్టింపు చేశారన్నారు. ఒక రేబాకలోనే 64గ్రూప్‌లకు గాను 780 మంది లబ్ధిదారులకు లబ్ధి చేకూరుతుందన్నారు. చంద్రన్న భీమా ఎంతోమందికి అండగా నిలిచిందన్నారు. 380 మందికి ఇళ్లులేని నిరుపేదలకు పట్టాలు పంపిణీ చేసి రెండు లక్షల రూపాయల చొప్పున గృహ నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. 25లక్షల రూపాయలతో కళ్యాణ మండపాన్ని నెలకొల్పామన్నారు. సబ్బవరం నుంచి అనకాపల్లి జాతీయ రహదారి విస్తరణలో పోయిన గృహాలవారికి 290మంది గృహాలకు గాను పట్టాలను ఇచ్చి మరో రెండు లక్షల రూపాయల చొప్పున గృహాలను నిర్మించుకునేందుకు మంజూరు చేశామన్నారు. రైతులకు నారపాడు వద్ద నిర్మిస్తున్న డ్యామ్ ద్వారా బాబూ జగజ్జీవన్‌రాం సుజల స్రవంతి ద్వారా సాగు, తాగునీరు కూడా వచ్చే విధంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు.


ఎమ్మెల్యే పీలాని అభినందిస్తున్న రేబాక గ్రామస్తులు

నియోజకవర్గంలో ఐదు లక్షల రూపాయల చొప్పున విదేశీ విద్యకు విద్యార్థులకు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుత్తా ప్రభాకరచౌదరి, వైస్ ఎంపీపీ గొర్లి అప్పలరాజు, మార్టూరు వెంకటసాయి, మార్టూరి సన్యాసమ్మ, మంత్రి వెంకటేష్, కాపుశెట్టి అర్జునరావు, కరణం కృష్ణ, పెంటారావు, కరణం జ్యోతి, భట్లపూడి ఎంపీటీసీ నొట్ల జ్యోతి, చీకటి రాంబాబు, రమణ, రేబాక ప్రసాద్, మేడిశెట్టి రాధా, నూకరత్నం, కమలా, నంబారు శ్రీను, తాళపు గోవింద్, పూడి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

మాడుగులలో... రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పసుపు, కుంకుమ పథకం, పింఛన్ల పంపిణీ కార్యక్రమం ద్వారా గ్రామాలలో పండగ వాతావరణం ఏర్పడిందని మాడుగుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పసుపు, కుంకుమ పథకం కింద, పింఛన్లకు సంబంధించి చెక్కులు పంపిణీ చేశారు. మాడుగుల మండలానికి 10,455 పింఛన్లు, మాడుగుల గ్రామానికి 1,434 అందిస్తున్నామని తెలిపారు. అలాగే పసుపు, కుంకుమ లబ్ధిదారులకు 17,288 మందికి 10వేల రూపాయల చొప్పున చెక్కులు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగున్నరేళ్లలో డ్వాక్రా మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టిపెట్టి అందరికి పింఛన్లను పెంచడం జరిగిందన్నారు. ఇందుకు కోట్లాది రూపాయలు కేటాయించారన్నారు. రాష్ట్రం బాగుండాలంటే చంద్రబాబును మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రూరల్ జిల్లా ఉపాధ్యక్షుడు పుప్పాల అప్పలరాజు, అద్దేపల్లి జగ్గారావు, టీడీపీ ఛైర్మన్ మజ్జి తాతబాబు, ఎంపీపీ ఓంద్రు గంగమ్మ కృషి, మండల ఉపాధ్యక్షుడు పెరుమాళ్ల వెంకటరావు, దేవరాపల్లి జెడ్పీటీసీ గాలి వరలక్ష్మి, టీడీపీ మండల నాయకులు పేరపు కొండబాబు, లెక్కల కాశిబాబు, కర్రి నాగమణి, శ్రీనాధు మధు, వేగి రాంబాబు, మరువాడ ఈశ్వరరావు, పి.సూర్యనారాయణ వర్మ పాల్గొన్నారు.

డైట్‌లో ప్రకృతి-పచ్చదనం


మొక్కలు నాటుతున్న ఛైర్మన్ రత్నాకర్

అనకాపల్లి, న్యూస్‌లీడర్: స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.యస్.యస్ ఆధ్వర్యంలో ప్రకృతి – పచ్చదనం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్.యస్.యస్.వలంటీర్స్ కళాశాలలో మొక్కలు నాటడం, పచ్చదనం పరిరక్షణను పెంపొందించడానికి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 50 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీ దాడి రత్నాకర్ గారు మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పర్యావరణాన్ని కాపాడుకోవటానికి ప్రతి మనిషి విధిగా మొక్కలు నాటాలని, దీనివలన పర్యావరణానికి ఎంతో రక్షణ కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా॥ సి.హెచ్.యస్.నాగప్రసాద్, మరియు వైస్ ప్రిన్సిపాల్ డా॥ కె.యస్.ఈశ్వరరావు గార్లు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకొనేందుకు నెలలో ప్రతి శనివారం గో గ్రీన్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపకరిస్తాయని అన్నారు. ఎన్.యస్.యస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎ. కిరణ్‌కుమార్, అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ యన్. రామ్‌కుమార్ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కశాశాల ఎ.ఓ శ్రీ పి. శ్రీనివాస్ మరియు 50 మంది ఎన్.యస్.యస్. వలంటీర్లు పాల్గొన్నారు.

క్షత్రియ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

సంఘ అధ్యక్షులు దంతులూరి రాజాబాబు



క్షత్రియ గర్జన సభకు బస్సులో వెళ్తున్న దృశ్యం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: క్షత్రియ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ విజయవాడలో జరుగుతున్న క్షత్రియ గర్జన సభకు అనకాపల్లి రాజపుత్ర సమాజ్ క్షత్రియ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అనకాపల్లి క్షత్రియ సంఘం అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దంతులూరి రాజాబాబు ఆధ్వర్యంలో ఒక బస్సు, పది కారులలో ఆదివారం ఉదయం బయలుదేరి వెళ్లారు. అన్ని కులాలకు ఏర్పాటు చేసినట్లేగానే క్షత్రియ కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి క్షత్రియ గర్జన సభ ద్వారా డిమాండ్ చేయనున్నట్లు రాజాబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుమత్స కృష్ణంరాజు, సత్యనారాయణరాజు, పీఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.


రూ.14లక్షలతో కల్వర్టు నిర్మాణ పనులు


జేసీబీ పనులు చేస్తున్న దృశ్యం

మాడుగుల, న్యూస్‌లీడర్: హుద్‌హుద్ తుఫాన్‌లో కూలిపోయిన కల్వర్టు నిర్మాణానికి ఆర్‌అండ్‌బి అధికారులు రూ.14లక్షల నిధులు మంజూరు చేయడంతో ఆదివారం ఉదయం నుంచి పనులు ప్రారంభం కావడంతో ఆ ప్రాంత రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. మాడుగుల నుంచి దబ్బగుంట మీదుగా కేజేపురం వెళ్లే రహదారి మధ్యలో కల్వర్టు కూలిపోవడంతో గత మూడేళ్లగా ఆ ప్రాంత రైతులు ట్రాక్టర్ల ద్వారా చెరకును ఫ్యాక్టరీకి తీసుకొని వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఎట్టకేలకు రూ.14లక్షలతో శ్లాబ్‌తో కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో రైతులు కష్టాలు తీరాయని ఆ ప్రాంత రైతులు తెలిపారు.

ఎన్‌సీసీ ఎ - సర్టిఫికేట్ల పరీక్షలు


అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: స్థానిక పెద్ద హైస్కూలు లో ఆదివారం ఉదయం కమాండింగ్ ఆఫీసర్, లెఫ్ట్ నెంట్ కల్నల్ పి.రవీంద్రరావు ఆధ్వర్యంలో ఎన్‌సీసీ ఎ–సర్టిఫికేట్ పరీక్షలను ఆదివారం ఉదయం సబ్ మేజర్ ఆర్.మాదప్పన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ప్రాక్టికల్స్, థీరీ పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షలలో సుమారుగా 145 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా ఎన్‌సీసీ విద్యార్థులకు మాక్ డ్రిల్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ అధికారులు సూర్య, సత్య, రిషి, చీఫ్ ఆఫీసర్


డ్రిల్ నిర్వహిస్తున్న ఎన్‌సీసీ అధికారులు

ఎన్‌సీసీ అధికారి సత్యం, థర్డ్ ఎన్‌సీసీ అధికారులు లెక్కల రమణ, హెచ్.నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న రత్నాకర్

కశింకోట, న్యూస్‌లీడర్:
కశింకోట గ్రామంలో గొంతిన వీధిలో ఆదివారం జరిగిన శ్రీపడమటమ్మ పండగ తీర్థ మహోత్సవానికి విశాఖ రైతు సమాఖ్య అధ్యక్షులు దాడి రత్నాకర్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు రత్నాకర్‌కు స్వాగతం పలికి కండువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గొంతిన గోపి, రాజాన లోకేష్, వేగి


శ్రీపడమటమ్మ అమ్మవారిని దర్శించుకున్న రత్నాకర్

తారకేశ్వరరావు, వేగి దొరబాబు, దాడి కృష్ణ, యల్లపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


జీవీఎంసీ పరిధిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి

ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ


భూగర్భ డ్రైనేజీని ప్రారంభించిన ఎమ్మెల్యే పీలా


అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
జీవీఎంసీ పరిధిలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి సంక్షేమ పథకాలను నాలుగున్నరేళ్లలో చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఉదయం జీవీఎంసీ జోనల్ కమిషనర్ రాముతో కలిసి ఎమ్మెల్యే పీలా రూ.42.50లక్షల నిధులతో శారదాకాలనీలో నిర్మించిన వార్డు మెంబర్ 30నందు 900 సామర్థ్యం గల పైపులతో 125కేఎల్ షంపు వరకు భూగర్భ డ్రైనేజీ ఎమ్మెల్యే పీలా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాదిన్నర క్రితం ఇక్కడ డ్రైనేజీ పనులను ప్రారంభించేందుకు శంకుస్థాపన చేయడం జరిగిందని, ఇక్కడ స్థానికంగా ఉన్న ఒకరు కోర్టులో కేసు వేయడంతో పనులకు జాప్యం జరిగిందన్నారు. జీవీఎంసీకి అనుకూలంగా నెల రోజుల క్రితం పనులు జరుపుకునేందుకు కోర్టు కేసు అనుకూలంగా రావడంతో యుద్ధ ప్రాతిపదికన రాత్రింబవళ్లు జీవీఎంసీ అర్బన్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు పనులు పూర్తి చేయడం జరిగిందని ఎమ్మెల్యే పీలా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర, చీఫ్ ఇంజనీర్ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌గృహాల పరిశీలన


ఎన్టీఆర్ ప్రత్యేక గృహాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: మండలంలోని శంకరం వద్ద నిర్మిస్తున్న ఎన్టీఆర్ ప్రత్యేక గృహాల వద్ద నాణ్యత లోపాలపై ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఇంజనీరింగు వ్యవస్థ ఇక్కడ పనితీరు బాగోలేదని, కళ్యాణ మండపంలో ఫ్లోరింగ్ పనులు పూర్తిగా అసంతృప్తి కలిగే విధంగా ఉన్నాయని, 19కోట్ల రూపాయలతో మౌళిక వసతులు, సీసీ రోడ్లు చేపట్టారు కాని, సీసీ రోడ్లు ఎక్కడికక్కడే పగుళ్లతో ఉన్నాయని, ఇక్కడ గల ఏఈ, డీఈలు సరిగా నిర్మాణం పనులు చేపట్టడంలేదని, ఇంతటి ప్రజాధనాన్ని వృథా చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

10న అంతర్ జిల్లా యోగాసన పోటీలు



పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
మండలంలోని తుమ్మపాల వాటర్ వర్క్స్ సమీపంలోఉన్న యోగా లైఫ్ సెంటర్‌లో ఈ నెల 10వ తేదీన ఇంటర్ డిస్ట్రిక్ట్ యోగాసన పో టీలు నిర్వహిస్తున్నట్లు సెంటర్ వ్యవస్థాపకులు కరణం బాబూరావు, తెలిపారు. యోగా లైఫ్ సెంటర్‌లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ పోటీలు ఎనిమిది విభాగాల వయస్సులవారు పాల్గొనవచ్చన్నారు. ఇతర వివరాలకు 9542497812, 9640628294 నంబర్లను సంప్రదించాలని కోరారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను సంస్థ కార్యాలయంలో విడుదల చేశారు.

అరటి గెలలతో గంజాయి రవాణా


పట్టుకున్న ఎలమంచిలి పట్టణ పోలీసులు

యలమంచిలి, న్యూస్‌లీడర్: అడ్ రోడ్డు నుండి విశాఖపట్నం వైపు వెళ్ళుతున్న వ్యానులో అరటి గెలలను కింద గంజాయి రవాణా అవుతుందన్న ముందస్తు సమాచారంతో ఎలమంచిలి పట్టణ ఎస్ఐ నారాయణ తన బందోబస్తుతో ఎలమంచిలి సమీపంలో రేగుపాలెం జాతీయ రహదారిపై చెక్ పోస్టు వద్ద ఏపీ 31 టీ డబ్ల్యూ ఎప్పుడు మేనేజర్ 7888 నెంబరు గల ఐచర్ వ్యానును అడ్డగించి పట్టుకున్నారు. ఎలమంచిలి స్టేషనుకు తరలించి అరటి గెలలు కిందకు దించేసరికి గెలలు క్రింద 5 బస్తాలు సుమారు 200 కిలోల చేసే గంజాయి ఉండటంతో ఈ విషయమై ఎస్సై



నారాయణను వివరణ అడగ కేసు నమోదు చేయాల్సి ఉంది దీనిపై దర్యాప్తు చేస్తామని పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని అన్నారు.


ఆడపడుచుల ఆనందమే సీఎం ఆకాంక్ష :ఎమ్మెల్యే పంచకర్ల



అచ్యుతాపురం, న్యూస్‌లీడర్:
అచ్యుతాపురం మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన పసుపు కుంకుమ పండగ కార్యక్రమం మహిళాలోకం సభ జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా తెదేపా అధ్యక్షులు ఎలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, లాలం భాస్కర్‌రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే పంచకర్ల పసుపు – కుంకుమ సభను ఉద్దేశించి మాట్లాడుతూ చంద్రన్న వరం సంక్షేమ సంబరం ఆడపడుచులను అభిమానంతో ఆదరించి వారి కళ్లలో నిజమైన ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్ష అని ఎమ్మెల్యే పంచకర్ల భరోసా పలికారు. రాష్ట్ర విభజనతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజాన రమేష్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ధూళి రంగనాయకులు, ప్రత్యేక అధికారి మిల్టన్, ఎంపీడీవో బలరాముడు, తహసిల్దార్ కృష్ణమూర్తి ఏపిఎమ్ పద్మ, ఇఓఆర్డి పంచాయతీ స్పెషలాఫీసర్ వాసుదేవరావు, తెదేపా నాయకులు కర్రీ వెంకటరమణ, కూనిశెట్టి రమణ, ఎంకినాయుడు, తెదేపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లల ఉచిత వైద్య శిబిరం


అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: లైఫ్ స్ప్రింగ్ ఆసుపత్రి వారిచే సుమారు 200 మంది ఆడపిల్లలకు ఆరోగ్యం, పరిశుభ్రత సమస్యలపై అవగాహన క్లాసులు నిర్వహించారు. చికిత్సలు చేయించి, మందులతో పాటుగా కాల్షియం, ఐరన్, విటమిన్లుతో కూడిన టానిక్‌లు అందజేశారు. బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత శరీరంలో వచ్చే మార్పులపై అవగాహన కల్పించి మందులు ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో పండించుకునే నువ్వుల చక్కి, బంగాళాదుంప కట్లెట్‌లను పోషక విలువలు తగ్గకుండా వండుకునే పద్ధతులను పోషకాహార నిపుణులు అక్కడే వండి చూపించారు. అలాగే మహాత్మ గాంధీ క్యాన్సర్ ఆసుపత్రి వారిచే మహిళలకు అత్యాధునిక సాంకేతిక



పరికరాలతో కూడిన మొబైల్ హాస్పిటల్ బస్సులో క్యాన్సర్ పరీక్షలు(అల్ట్రాసోనోగ్రఫీ, మేమ్మోగ్రాఫీ, సి-ఎక్రేస్,పాప్ స్మెర్స్, బయో స్పై, బ్లడ్ టెస్ట్) నిర్వహించారు.అందరికి అల్పాహారము, మజ్జిగ, త్రాగునీటి సదుపాయం కల్పించారు. ఈ శిబిరాలు ప్రతి నెల మొదటి ఆదివారం 3వ ఆదివారాలు జరుగుచున్న బ్రాండిక్స్ ఇండియన్ పాట్నర్ దొరస్వామి తెలిపారు.

ఏపీని నమ్మించి గొంతు కోసిన బీజేపీ


కలిశెట్టి అప్పలనాయుడు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్:
తిత్లీ తుఫానుతో సర్వశ్వం కోల్పోయి నప్పుడు సిక్కోలు ప్రజలు గుర్తుకురాలేదా అని అమిత్‌షాకి సూటి ప్రశ్న. గత నాలుగేళ్లలో ఏపీ ప్రభుత్వాన్ని, అయిదు కోట్ల ఆంధ్రుల్ని నమ్మించి మోసం చేసిన బీజేపీ నేతలు ఏ ముఖం పెట్టుకుని యాత్రలకు సిద్ధమయ్యారని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి కమిటీ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ప్రశ్నించారు. 16 వేల కోట్ల రూపాయల లోటులో ప్రారంభమైన ఏపీని అన్ని విధాలుగా ఆదుకుంటామన్న మాటలు నీటి మాటలే కాలేదా అని నిలదీశారు. ప్రత్యేక హోదా, విశాఖ కేంద్రంగా ప్రత్యేక రైల్వే జోన్, వెనుకబడిన జిల్లాలకు అందించే ప్రత్యేక నిధులు ఏమయ్యాయో చెప్పాలని బీజేపీ నేతల్ని అడిగారు. వెనుకబడిన జిల్లాలకు ఇవ్వాల్సిన 350 కోట్లు ఇచ్చినట్లే ఇచ్చి వెనక్కి తీసుకోవడం సిగ్గు చేటని చెప్పారు. తిత్లీ తుఫానుతో వేల కుటుంబాలు చిగురుటాకుల్లా వణికిపోయిన రోజు మోదీకి మరియు అమిత్‌షాకి శ్రీకాకుళం జిల్లా గుర్తుకు రాలేదా అని ఎద్దేవ చేశారు. తుఫానుతో సర్వశ్వాన్ని కోల్పోయినప్పుడు బాధితులకు కనీస న్యాయం బీజేపీ నేతలు చెయ్యలేదని అన్నారు. ఇప్పుడు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా ఏ ముఖం పెట్టుకుని యాత్రలకు పూనుకున్నారని కలిశెట్టి విమర్శించారు. మోదీ ఏపీపై కక్షగట్టారన్న విషయం తేటతెల్లం అయ్యిందని అన్నారు. చివరి బడ్జెట్ లోనైనా ఆంధ్రుల కలల రాజధాని అమరావతి, పోలవరానికి ఆశించిన స్థాయిలో నిధులు ఇవ్వకపోవడం బీజేపీ సవతి తల్లి ప్రేమకు నిదర్శనమని తెలిపారు. కేవలం చంద్రబాబును అడ్డు కునేందుకే మోదీషా కుట్ర రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఎవరెన్ని విధాలుగా చీకటి రాజకీయాలకు పాల్పడుతున్నా సంక్షేమ అభివృద్ధి కార్యక్ర మాలతో చంద్రబాబు ప్రజల మనసుల్ని గెలిచారని కలిశెట్టి తేల్చి చెప్పారు.

గోతులను పూడ్చాలంటూ రైతుల ఆగ్రహం

మాడుగుల, న్యూస్‌లీడర్:
కేజేపురం గ్రామం నుంచి కేజేపురం జంక్షన్‌కు వెళ్లే రహదారి మధ్యలో భారీ గోతులు ఏర్పడి ఆ మార్గంలో ప్రయాణించేవారు ప్రమాదాలబారిన పడుతున్నామని ఆ ప్రాంతానికి చెందిన రైతులు


గోతుల వద్ద హెచ్చరిక జెండాను పాతిన దృశ్యం

ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం ఉదయం కేజేపురం జిల్లా పరిషత్ పాఠశాల కమిటీ ఛైర్మన్ ఆళ్ల సంతోష్‌కుమార్, ఆ ప్రాంతానికి రైతులు భీశెట్టి వెంకటరావు, కాళ్ల బలరాం, భీశెట్టి నాగేశ్వరరావు, అతకంశెట్టి అప్పారావు, భీశెట్టి రమణ, పీలా జగన్నాథం, చదరం రమణ మాట్లాడుతూ రోడ్డుకు రెండు ప్రక్కల పెద్ద గోతులు ఏర్పడ్డాయని, ఆర్‌అండ్‌బి అధికారులు పట్టించుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ పరిస్థితి గమనించి రోడ్డుకు ఏర్పడిన గోతులను పూడ్చాలని రైతులు కోరుతున్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఉత్తరాంధ్ర జోన్
విశాఖపట్నం
సోమవారం 4-2-2019

దక్షణ నియోజకవర్గం పరిధిలో 27వ వార్డు కృష్ణా నగర్ ప్రాంతంలో వైకాపా వార్డు అధ్యక్షులు బత్తిన నాగరాజు ఆధ్వర్యంలో రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమం జరిగింది .కార్యక్రమానికి ముఖ్య అతిధిగా దక్షణ నియోజకవర్గం సమన్వయకర్త డాక్టరు పి వి రమణమూర్తి హాజరయ్యారు . పి నాగరాజు , సన్యాసిరావు , వీరబాబు , సుందరరావు బాబూరావు హాజరయ్యారు. - న్యూస్‌లీడర్, విశాఖపట్నం.



ఐదుగురు సభ్యులతో జనసేన స్క్రీనింగ్ కమిటీ



అమరావతి : ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరగనున్న ఎన్నికలలో ధీటైన అభ్యర్థులను బరిలో దింపడానికి చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా ఐదుగురు సభ్యులతో కూడిన స్కీనింగ్ కమిటీని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఏర్పాటు చేశారు. జనసేన తరపున పోటీచేయా లని ముందుకు వస్తున్న ఆశావహుల నుంచి దరఖాస్తుల ను స్వీకరించి, వాటిని కూలంకషంగా పరిశీలించి ఆ వివరాలను పార్టీ జనరల్ బాడీ ముందు వుంచడం స్క్రీనింగ్ కమిటీ ప్రధాన లక్ష్యం. దరఖాస్తులను ఏ కోణం లో పరిశీలించి విశ్లేషించాలి అనే విషయమై అయిదు సూత్రాలు గల ఒక నియమావళిని పవన్ కళ్యాణ్ రూపొందించి కమిటీకి దిశా నిర్దేశం చేశారు. ఫిబ్రవరి రెండోవారం నుంచి విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి ఈ కమిటీ పనిచేయడం ప్రారంభి స్తుంది. ఈ కమిటీలో సభ్యులుగా సీనియర్ లీడర్, పూర్వపు ఏపీ శాసనమండలి మాజీ సభ్యుడు మాదాసు గంగాధరం, పార్టీ వ్యవస్థాపక ప్రధాన కార్య దర్శి అరహంఖాన్, పవన్ రాజకీయ కార్యదర్శి పి.హరిప్రసాద్, పార్టీ వ్యవస్థాపక ఉపాధ్య క్షుడు బి. మహేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ లీడర్ తమ్మిరెడ్డి శివశంకర్‌ను సభ్యులుగా పవన్ నియమిం చారు.

అభ్యర్థుల స్క్రీనింగ్ కమిటీ విధి విధానాలు

మార్గదర్శకాలు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికకు సంబంధించి స్క్రీనింగ్ కమిటీని సమున్నత ఉద్దేశంతో ఏర్పాటు చేశారు. 5గురు సభ్యులతో ఏర్పాటైన ఈ కమిటీ ఏ విధంగా పని చేస్తుం దనే మార్గదర్శకాలను, విధి విధానాలను పకడ్బందీగా రూపొందించారు. లోక్‌సభ, శాసన సభలకు పోటీ చేయాలనుకొనే అభ్యర్థుల ప్రొఫైల్స్, వివరాలను, వారి రాజకీయ నేపథ్యాన్ని స్కీనింగ్ కమిటీ పరిశీలిస్తుంది. స్కీనింగ్ కమిటీ అనేది అభ్యర్థిత్వాన్ని ఆశించేవారి వివరాలను పరిశీలించేందుకే. అభ్యర్థిత్వానికి సంబంధించిన నిర్ణయాధికారం ఈ కమిటీది కాదు. అభ్యర్థిత్వాన్ని ఆశిస్తూ తమ ముందుకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హుల ఎంపికకు నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం వడపోత ప్రక్రియ చేపడతారు. అభ్యర్థికి వ్యక్తిగ తంగా ఉన్న బలం గెలిచే సమర్ధత ఎన్నికల్లో పోరాడే శక్తి,ప్రత్యర్థిని ఎదుర్కొనే సమర్ధత ప్రజా సమస్యల పరి ష్కారంపైనా, సామాజిక అంశాలపై నిబద్ధత ఈ ప్రమాణాల ప్రకారం వడపోత చేసిన జనసేన జనరల్ బాడీకి స్కీనింగ్ కమిటీ అందచేస్తుంది.

శారదా పీఠంలో కాలభైరవునకు విశేష అభిషేకాలు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ విశాఖ శారదాపీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు శనిత్రయోదశిని పురస్కరించుకుని పీఠంలో గల మేధాదక్షిణామూర్తికి, కాలభైరవునకు విశేషంగా అభిషేకములు, పూజలు నిర్వహించారు. ప్రస్తుత కాలంలో జ్యోతిష్య శాస్త్రాని దుర్వినియోగం చేస్తునారని అది కేవలం ఒక వ్యక్తికి, ఒక ఇంటికే పరిమితం అవుతుందని శ్రీస్వామివారు అవేదన వ్యక్తం చేసారు. గ్రహదోషం ఉండటం మానవ జీవితంలో సహజమని తెలిపారు లోకకళ్యాణార్థం ఈ నెల 10వ తారీఖు నుంచి 14వ తారీఖు వరకు విశాఖ శారదాపీఠంలో శారదాస్వరూపరాజశ్యామల దేవతకు అష్టబంధన మహాకుంభాభిషేకం నిర్వహించాలని పూజ్యస్వామిజీ నిర్ణయించారు. భారతదేశం సుభిక్షంగా ఉండాలని, రాజకీయ సంక్షోబం వలన ప్రజలకు ఎటువంటి ఇబందులు కలగ కూడదని, దేశ సరిహద్దులలో ప్రశాంత వాతావరణం ఉండాలని రాజశ్యామల మహాయాగంతో పాటు షణ్ముఖ యాగం వంటి మహత్తర కార్యక్రమాలు చేపడుతున్నట్లు స్వామివారు తెలిపారు.

పిల్లలను అంగన్‌వాడీల్లో చేర్పించండి : పీఓ

సీతంపేట న్యూస్ లీడర్. ఐటీడీఏ సీతంపేట పరిధిలో ఉన్న అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు చేర్పించి విదంగా తల్లిదండ్రులు కు అవగాహన కలిగిం చాలని ఐటీడీఏ పిఓ యల్.శివశంకర్ అన్నారు. పెదరామ పంచాయతీ చాపరాయ్ గూడ అంగన్వాడీ నూతన భవనము ను ఐటిడిఎ పిఓ యల్.శివశంకర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలో ఉన్న అన్ని అంగన్వాడీ కేంద్రాలకు పక్కాభవనాలు ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేంద్రాలు చక్కగా నిర్వహించిన, బాలింతలకు, పిల్లలు కు క్రమము తప్పకుండా పౌష్టికాహారం అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సిడిపిఓయల్ .శాంతకుమారి, సీతంపేట సామాజిక ఆసుపత్రి చైర్మన్ బి.దమయంతి నాయుడు పలువురు పాల్గొన్నారు.



నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న పీఓ.శివశంకర్

బాలల సంరక్షణ మన అందరి బాధ్యత



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: బాలల సంరక్షణ మన అందరి బాధ్యతని ఏయూ మాజీ వీసీ ఆచార్య కేవీ రమణ అన్నారు. భారత ప్రభుత్వం జాతీయ బాలల సంరక్షణ-విధానం 2018 డ్రాఫ్ట్ రూపొందించింది. ఈ డ్రాఫ్ట్‌పై అభిప్రాయాలు సేకరించేందుకు బాలవికాస్ ఫౌండేషన్, స్వాంతన సేవా సమితి సంయుక్తంగా విశాఖ పౌరగ్రంథాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముందుగా బీవీఎఫ్ వ్యవస్థాపక గౌరవ కార్యదర్శి నరవ ప్రకాశరావు డ్రాఫ్ట్ వివరాలు తెలియజేశారు. పాఠ్యంశంగా బాలలు హక్కులు అంశాన్ని చేర్చాలి, బాలల సంరక్షణకు కేటాయించిన నిధులు సద్వినియోగం కావడం లేదు, బాలలు చట్టాల్లో మార్పు చేయాలి తదితర అంశాలు ఈ సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున యూనివర్శిటీ మాజీ వీసీ ఆచార్య బాలమోహన్ దాస్, బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు కె.అప్పారావు, ఆర్‌టీఈ ఫోరం ప్రతినిధి ఆర్.రమణమూర్తి, స్వాంతన సేవా సమితి కార్యదర్శి డాక్టర్ అన్నీ, గ్రీస్, వరల్డ్ విజన్ ప్రజ్ఞ డాక్టర్ శశిప్రభ, అబ్దుల్ రఖీబ్, ధరణి సంస్థ ప్రతినిధి హరి, పడాల వెంకటేశ్వరరావు, అనూషా, అనంతలక్ష్మి, ఆషరా చారిటబుల్ ప్రతినిధులు శ్రీమతి సి.సునీత, ఎస్ఎన్ సాహు తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి కృతజ్ఞతలు



కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ మండలంలో గల చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు అంగన్వాడీ హెల్పర్, సరియాపల్లి పంచా యతీలో అంగన్వాడీ హెల్పర్, కురుడు పంచాయతీలో అంగన్వాడీ కార్యకర్త పోస్టులు గత కొన్ని నెలలుగా ఖాళీగా ఉండటంతో ఆ పోస్టులను మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు భర్తీ చేశారు. ఈ సందర్భంగా మంత్రిని వారు మంత్రిని నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ డి. పద్మ, ఐ.లక్ష్మి ఉన్నారు.

ఏయూను సందర్శించిన జపాన్ వర్సిటీ ఆచార్యుడు

సత్కరించిన వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు

ఆంధ్రయూనివర్సిటీ, న్యూస్ లీడర్: ఆంధ్రవిశ్వవి ద్యాలయాన్ని జపాన్‌కు చెందిన ఆచార్యులు యోషికో సైటో శనివారం ఉదయం సందర్శించారు. ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావుతో పాటు ఇతర అధికారులతో సమావేశమయ్యారు. జియో ఇంజనీరింగ్ విభాగ ఆచార్యులు కె.నాగేశ్వరరావుతో సంయుక్తంగా ఆయన క్రిష్ణా గోదావరి డెల్టాలో కార్బన్ డేటింగ్ అంశంపై పరిశోధనలు జరుపుతున్నారు. ఈ అంశంపై పలు పరి శోధన పత్రాలను సైటో అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచు రించారు. గతంలో ఆచార్య సైటో జపాన్‌లో జియోలా జికల్ సర్వే ఆఫ్ జపాన్‌లో జియాలజిస్ట్‌గా పనిచేసారు. ప్రస్తుతం జపాన్ లోని షిమాని వర్సిటీలో ఆచార్యునిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా వీసీతో వివిధ పరిశోధన అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఆచార్య జి.జయశంకర్, పి.జగదీశ్వర రావు, ఇ.అమ్మినీడు తదితరులు పాల్గొన్నారు. వర్సిటీ తరపున ఆచార్య సైటోను వీసీ నాగేశ్వర రావు సత్కరించారు.



జపాన్ ఆచార్యుడు సైటోను సత్కరిస్తున్న వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు

ఫుట్‌ఓవర్ బ్రిడ్జి ప్రారంభించిన ఎంపీ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: సింహాచలం రైల్వేస్టేషన్ వద్ద రూ.2.50కోట్లతో నిర్మించిన ఫుట్‌ఓవన్ బ్రిడ్జిను, దువ్వాడలో రైల్వేస్టేషన్‌లో కొత్తగా నిర్మించిన ఎఫ్‌ఓబీని విశాఖ ఎంపీ కంభంపాటి హరిబాబు ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో ఆయన వెంట రైల్వే డీఆర్‌ఎం మాథుర్, అధికారులు జి.సునీల్ కుమార్, వీహెచ్‌ఎం .పాత్రుడు, తో పాటు బీజేపీ నాయకులు ఇంద్రసే నారెడ్డి, శేషప్రసాద్, గోలి శంకరరావు, బాలరాజేశ్వరరావుపాల్గొన్నారు.

54వ వార్డులో ఉచిత వైద్య శిబిరం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో 6 గంటల నుండి స్టీల్ ప్లాంట్ రైతు బజార్ వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి 54 వ వార్డు ప్రెసిడెంట్ బ్రహ్మయ్య షాప్ బీ వై.మస్తాన్ అప్ప(వై.యస్.ఆర్ టి. యూ.సి జనరల్ సెక్రటరీ) బీ స్.మార్టిన బీ స్.చంద్ర శేఖర్ బీ బి.రాజు బీ కె.రతన్ రాజు బీ వి.ఉమ బీ స్.మురళి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్వతీపురంను ఆదివాసీ జిల్లాగా ప్రకటించాలి

పార్వతీపురం, న్యూస్‌లీడర్ : విజయనగరం జిల్లాలో గల పార్వతీపురంను అదివాసి జిల్లాగా ప్రకటించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏపీ. ఆదివాసీ చైత్యన్య సేవా సంగం రాష్ట్ర అధ్యక్షులు, ఏ జి. ఎస్. ఏం. రాష్ట్ర ప్రణాళిక కమిటీ చైర్మన్ అరిక సూర్యనారాయణ ఒక ప్రకటన లో డిమాండు చేసారు అయన ఆదివారం విలేకరులతో మాట్లడుతూ, పార్వతీపురం అనగానేముక్యంగా ఆదివాసీ సంస్కృతి ఆదివాసీ తెగల సాంప్రదాయాలు, జీవనవైవిద్యం, అత్యధిక గిరిజన ఆదివాసీ జనాభా .కల్గి ఉండే, బాగా వెనుక బడిన ప్రాంతంగా ఉన్న పార్వతీపురం ను ఆదివాసీ జిల్లాగా ప్రకటించినట్లైతే ఆదివాసీలు బాగా అభివ ృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందన్నారు. విజయనగరం జిల్లాలో గల కురుపాం, సాలూరు, పార్వతీపురం. అలాగే శ్రీకాకుళం జిల్లాలో గల పాలకొండ, నియోజకవర్గాలను కలుపుతూ పార్వతీపురం కేంద్రంగా చేసుకొని ఆదివాసీ జిల్లాగా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనాప్రభుత్వం అలోచించి పార్వతీపురం గిరిజన జిల్లాగా ప్రకటించాలని అయన కోరుచున్నారు.

లోక్‌సభ మాజీ స్పీకర్ జీఎంసీ బాలయోగి స్మారక ప్రసంగం ఏర్పాటు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: లోక్‌సభ మాజీ స్పీకర్, ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వవిద్యార్థి జి.ఎం.సి బాలయోగి స్మారక ప్రసంగాన్ని ఆంధ్రవిశ్వవిద్యా లయంలో ఏర్పాటు చేశారు. ఏయూ సెనేట్ మందిరంలో స్మారక ప్రసంగం ఏర్పాటుచేయడానికి రూ 6 లక్షలు నిధిని మంత్రి గంటా శ్రీనివాసరావు, మాజీ ఎంపీ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావుకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాస రావు మాట్లాడుతూ విజయవంతమైన లోక్‌సభ సభాపతిగా ఆయన అందరికి గుర్తుండిపోయారన్నారు. తెలుగు వ్యక్తి లోక్‌సభ స్పీకర్ కావడం మాకెంతో గర్వంగా అనిపించేదన్నారు. తాను తొలిసారి ఎంపీగా గెలిచి పార్లమెంట్‌లో అడుగిడిన సమయంలో ఆయన స్పీకర్‌గా తమకు మార్గదర్శకం చేసేవారన్నారు. ఆయనతో ఉన్న సాన్నిహిత్యం కారణంగా పలువురు రాజకీయ ప్రముఖులతో దగ్గర సంబంధాలు ఏర్పడటానికి మార్గం అయ్యిందన్నారు. జి.ఎం.సి బాలయోగి తన వ్యక్తిత్వంతో మంచి గుర్తింపును సంపాదించుకున్నారన్నారు. అక్టోబర్ 1న ఆయన జయంతి రోజుల స్మారక ప్రసంగం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు ఎనిమిది ధర్మనిధి ప్రసంగాలు ఏర్పాటు చేసిన ఘనత ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్‌కు దక్కిందన్నారు. ధర్మనిధి, స్మారక ప్రసంగాల వలన విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ సహృదయత కలిగిన మిత్రులు కలసి వీటిని ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. కోటి రూపాయలు ధర్మనిధి ప్రసంగాలకు నిధిగా ఏర్పాటు చేయాలని తాను సంకల్పించానన్నారు. ఇప్పటికే సగం సమకూర్చానని త్వరలో మిగిలినది సైతం పూర్తిచేస్తానన్నాను. తాను ఎంత ఎదిగినా ఆంధ్రకళామతల్లి బిడ్డగానే గర్వపడతానన్నారు. తాను విద్యార్థిగా ఉన్న సమయంలో నిర్వహించిన స్మారక ప్రసంగాలు తమ జ్ఞానాన్ని విస్తృతం చేసుకోవడానికి ఎంతగానో ఉపకరించేవన్నారు. వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు మాట్లాడుతూ ఇప్పటి వరకు 8 ధర్మనిధి ప్రసంగాలు ఏర్పాటు చేసిన ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, పాలక మండలి సభ్యులు ఆచార్య ఎన్.బాబయ్య, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా జి.ఎం.సి బాలయోగి చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు.

గిరిజన సమస్యలపై పోరాడుతా

అరిక సూర్యనారాయణ

పార్వతీపురం న్యూస్‌లీడర్ ఆదివాసీ గిరిజన సంఘాల మహానాడు రాష్ట్ర ప్రణాళిక కమిటీ చైర్మన్‌గా ఇటీవల ఎంపిక అయిన ఏపీ ఆదివా సి చైతన్య సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు అరిక సూర్యనారాయణను ఎస్సీ ఎస్టీ రాష్ట్ర కమిషన్ సభ్యులు, వ్యవస్థాపకులు కొండారెడ్డి నరహరి వరప్రసాద్ నియమించినందుకు పార్వతీపురం ఐటిడిఏ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశా ల నీలకం ఠాపురం ఉపాధ్యాయులు, సిబ్బంది కృతజ్ఞత తెలిపారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్రంలో గల 13జిల్లాల గిరిజన ఉప తెగల గిరిజన సంఘాల నాయకులు విజయవాడలో ఇటీవల సమావేశం ఏర్పాటు చేసి విజయనగరం జిల్లా కురుపాం మండల నీలకంఠాపురం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల లో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న నన్ను ఆదివాసీ గిరిజన సంఘాల మహానాడు రాష్ట్ర ప్రణాళిక కమిటీ చైర్మన్ గా నియమించడం చాలా సంతోషంగా ఉందని, తోటి ఉపాధ్యాయులు సిబ్బంది అన్నారు. ఆదివాసీ ల సమస్య లు పై పోరాటం చేసి వాటిని పరిస్కి రించు టకు కృషి చేయాలనీ ప్రధానోపాధ్యాయురాలు నిమ్మల గౌరీ శ్వరీకోరారు. తనను నమ్మి ఈ బాధ్యత ను ఇచ్చిన వివిధ గిరిజన సంఘాల వారికీ రుణ పడి వుంటానని, గిరిజన సమ్యసలు పై పోరాడుతానని అన్నారు.



సూర్యనారాణను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాజకీయ, క్రీడా జ్యోతిష శాస్త్రల పుస్తకాల ఆవిష్కరణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ప్రముఖ జ్యోతిష, వాస్తు నిపుణుడు డాక్టర్ రవికార్ రచించిన స్పోర్ట్స్ ఆస్ట్రాలజీ, ఎనేషన్స్ ప్రాఫెసీ పుస్తకాలను పాత జైల్ ఏరియాలోని పేజెస్ పుస్తక సమావేశమందిరంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిష నర్ ఆఫ్ కస్టమ్స్, ఇన్ డైరెక్ట్ టాక్సెస్ మయాంక్ శర్మ, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కంటాక్స్ రిషబ్ శుక్లా, ప్రముఖ తెలుగు కథా రచయిత ద్విభాష్యం రాజేశ్వర రావు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా రచయిత డాక్టర్ రవికార్ మాట్లాడుతూ ఈ రెండు పుస్తకాలు, ఔత్సాహిక జ్యోతిష్కులు సులభంగా చదివి అవగాహన పొందవచ్చు. రాజకీయ, క్రీడా సం ఘటనలు ఫలితాలను అంచనా వేయడానికి మార్గదర్శి కలుగుతాయన్నారు. జ్యోతిష శాస్త్రానికి విస్తృత ప్రచారం కలిగించవలసిందిగా జ్యోతిష్కులను అభ్యర్థిం చారు. నూట యాభైకి పైగా దేశాల గురించి భవిష్య దర్శనాన్ని ఆయా దేశాలు స్వాతంత్ర్యం పొందని సమ యాన్ని పరిగణనలోకి తీసుకుని అప్పటి గ్రహాల స్థితి గతులను బట్టి ఎనేషన్స్ ప్రాఫెసీ గ్రంథాన్ని రచించారని అది బహుళ ప్రాచుర్యం పొందిందని వెల్లడించారు. ఈ రెండు పుస్తకాలు అమెజాన్‌డాట్‌ఇన్‌లో లభిస్తామని తెలిపారు. ఇంగ్లీష్, గుజరాతీ భాషల్లో చదవడానికి అందుబాటులో ఉన్నాయన్నారు. రవిరావ్ చాలా వరకు విశాఖలోనే విద్యనభ్యసించారని, డాక్టరేట్ లభించాక అప్పటికే వారి మాతామహుల ద్వారా వాస్తుశాస్త్రాలపై మక్కువ పెంచుకున్నారని తెలిపారు. ఆఫ్రికా, ఆస్ట్రేలియా, యుకె యుఎస్ఎ, కెనడా, యుఎ వంటి పలు దేశాల్లో కార్పొరేట్ క్లయింట్స్ ఉన్నారని తెలిపారు. ఇటువంటి మేధావి విశాఖ వాసి కావడం మన అదృష్టమన్నారు.



పుస్తకావిష్కరణ చేస్తున్న దృశ్యం


ప్రభుత్వ మహిళా కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్




విశాఖపట్నం, న్యూస్‌లీడర్: పోషక విలువలు కలిగిన ఆహారం తీసు కోవడం వలన ఎన్నో లాభాలున్నాయని విశాఖ ప్రభుత్వ మహిళా కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శోభారాణి పేర్కొన్నారు. కళాశాలలో హెల్త్ క్లబ్, మైక్రో బయాలజీ విభాగం సంయుక్తంగా ఫుడ్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆమె మాట్లాడు తూ యువత చాలా మంది పౌష్టికాహారాలు తీసుకోకపోవడం వలన రక్తహీనతతో బాధపడుతున్నారన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం వలన ఎంతో మేలు ఉందని, వాటి వలన కలిగే లాభాలు గురించి వివరించారు. విశిష్ట అతిధిగా విచ్చేసిన సీహెచ్ లలితామోహన్ మాట్లాడుతూ పౌష్టికా హారం తీసుకోవడం వలన కలిగే ఉపయోగాలను వివరించారు. పౌష్టికా హార లేమిని ఎలా అధిగమించాలో తెలిపారు. హెల్త్ క్లబ్ కో-ఆర్డినేటర్ సీహెచ్ శాంతిదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజువారి తీసుకునే ఆహారంలో అధిక పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. పౌష్టికాహారం కలిగిన ఆహారాలు విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీ రమణారెడ్డి, డాక్టర్ ఆర్.మంజుల, ఆర్.హరిత, బి.మాధురి, కె.విద్య తదితరులు పాల్గొన్నారు.

కష్టాల్లో కూడా టీడీపీ తోడుంటుంది

మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్ నాయుడు



పసుపు కుంకుమ చెక్కుఉల అందజేస్తున్న ఎంపీ, మంత్రి



కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్) గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమతోపాటు కష్టసుఖాల్లో మీకు అండగా ఉండేది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వమేనని రాష్ట్ర రవాణ, బిసీ సంక్షేమశాఖ, సాధికారత, చేనేత మరియు జౌళి శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మెహన్‌నాయుడులు అన్నారు. వారు మండలంలో గల తిలారు జిల్లా పరిషత్ పాఠశాల అవరణలో నారాయణవలస, తిలారు పంచాయతీ లకు సంబంధించిన మహిళలకు పసుపు-కుంకుమ చెక్కు లను అలాగే వధ్దాప్య, వితాంతు, వికలాంగ, ఒంటరి మహిళ, చేనేత, హిజ్రాలకు పించన్లులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2014 ఎన్నికలు మందు ఇచ్చిన మాట ప్రకారం దేశం ప్రభుత్వం ఆధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 200లు ఉన్న వృధ్ధాప్య, వితంతు పించను రూ. 1000లు చేశారని, రూ. 500లు ఉన్న వికలాంగుల పించను రూ. 1500చేసి మాట నెలబెట్టుకున్నారని, అంతతోనే అగకండా రూ. 1000 ఉన్న పించను రూ. 2వేలు, రూ. 1500 ఉన్న పించను రూ. 3వేలుకు నాలుగున్నర సంవత్సరాల్లో దేశంలోనే ఎక్కడ లేని విధంగా 2019 జనవరి నుంచి పెంచి ఈ నెలలో నేరుగా లబ్ధిదారులకు అందిస్తున్నామని ఇది నిజంగా పించనుదారులకు పండగలా ఉందని వారు తెలిపారు. గతంలో డ్వాక్రా మహిళలకు మూడు విడతలుగా రూ. 10వేలు అందించామని, ఇది నా అక్కచెల్లిలకు సరిపోదని గుర్తించిన చంద్రబాబు మళ్ళీ పసుపు - కుంకుమ పేరుతో ప్రతి డ్వాక్రా మహిళలకు రూ. 10వేలకు సంబందిం చి మూడు చెక్కులను ఇప్పుడు అందిస్తున్నామని అవి ఫిబ్రవరిలో రూ.2500, మార్చిలో రూ. 3500, రూ.4వేలు ఏప్రిల్‌లో బ్యాంకు వెళ్ళి ఈ చెక్కులను మార్చుకోవచ్చున న్నారు. అంతకు మందు చేనేత కార్మికుల భవనం, రక్షిత మంచినీటి పథకం, పశువైద్యశాలలను మంత్రి, ఎంపీ ప్రారంభించారు. అలాగే తిలారు హైస్కూల్ నుంచి ఊరులోనికి సిసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వెలమల విజయలక్ష్మి, మండల పార్టీ అద్యక్షుడు బోయిన రమేష్, మండలపరిషత్ ఉపాధ్యక్షుడు కల్లి నాగయ్యరెడ్డి, పార్టీ నాయకులు బోయిన గోవిందరాజులు, డిఆర్‌డీఏ పీడీ కళ్యాణ చక్రవర్తి, ఎంపీడీఓ ఎం. సతీష్, తహశీల్దార్ శివబ్రహ్మనందం, ఎంపీటీసీలు పల్ల సింహాచలం, వెలమల కామేశ్వరరావు, మాజీ సర్పంచ్‌లు గొండు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



కథ కోసం కాలినడక

శ్రీ ఆధునిక తెలుగు సాహిత్యపు తొలి దీపధారుల్లో గురజాడ ముఖ్యులు. తెలుగు ఈ కథకు వాడీ వేడీ ప్రయోజనం కల్పించిన అపురూప రచయిత గురజాడ కథా సాహిత్యానికి దీపస్థంభంలా నిలబడి ఊతమి స్తోన్న సంస్థ "కథా నిలయం". ? – శ్రీ గురజాడకు నివాళిగా కథా నిలయానికి అభినందనగా 2019, ఫిబ్రవరి 6,7,8,9, తారీఖుల్లో విజయనగరంలోని గురజాడ ఇంటి నుండి రామతీర్థం, రణస్థలం, మురపాక, చిలకపాలెం మీదుగా శ్రీకాకుళం కథానిలయం వరకూ సుమారు 79 కిలోమీటర్లు కాలినడకి కార్యక్ర మం చేస్తున్నాం. కథకులు, రచయితలు, కళాకారులు, సాహిత్యాభిమానులతో కూడి ఆ బృందపు పాదయాత్ర ఇది.' కథ నడచిన దారిలో సాహితీ ప్రముఖులందరూ అడుగులో అడుగు వేయడం, దారి: తో ఉండే గ్రామాల్లో స్కూళ్ళూ, కాలేజీల్లో సాహిత్యం గురించి అవగాహన పెంచడం, అవగాహన పెంచుకోవడం, గురజాడ గురించీ, కథానిలయం గురించీ వివరిం చడం ఈ బృందం లక్ష్యాలు. సాహితీ ప్రియులంతా ఈ 'కథకోసం కాలినడక'లో మాతో పాలు పంచుకోవాలని మా కోరిక. అందరికీ ఇదే మా ఆహ్వానం. ప్రారంభ కార్యక్రమంఫిబ్రవరి 6(బుధవారం) ఉదయం 6గం1300 లకుగురజాడ ఇంటి వద్ద ప్రారంభమై గురజాడ విగ్రహం, సంగీత కళాశాల, "చాసో సాహిత్య వేదిక, సంస్కృత ు కళాశాల, ఆదిభట్ల ఇల్లు, బొంకులదిబ్బ, అయ్యకోనేరుగట్టు మీదుగా కాలినడక సాగుతుంది. ఈ ప్రారంభ కార్యక్రమానికి మీరు, మీ సేహ్నితులు వచ్చి మాతో అడుగు కలిపి వీడ్కోలు బ పలకవలసినందిగా అభ్యర్థిస్తున్నాము.

ప్రతి సోమవారం
రైటర్స్ అకాడమీ
వారం వారం విపుల సాహిత్య విహారం

కథానిలయంలో కథల పరిశోధన



అనేక విశ్వవిద్యాలయాలు కలిసి చేయాల్సిన అత్యుత్తమమైన కథల పరిశోధనను ఆంధ్రప్రదేశ్‌లో చిట్టచివరి జిల్లాయైన శ్రీకాకుళం నుంచి కథానిలయం చేస్తోంద ప్రసిద్ధ కథారచయిత కాళీపట్నం రామారావుగారి ఆలోచన రూపంగా 1997లో శ్రీకాకుళంలో కథానిలయం పుట్టింది. గురజాడ అప్పారావుగారి దిద్దుబాటు కథ వెలువడిన ఫిబ్రవరి 22వ తేదీన కథానిలయం ప్రారంభమయింది. రామారావుగారి సాహిత్య సంపాదనలో ప్రతి పైసా ఈ కథానిలయానికి అందించారు. అనేక మంది సాహిత్యాభిమానులు, రచయితలూ చేయివేసారు.

రామారావుగారి సొంత పుస్తకాలు కథానిలయానికి తొలి పుస్తకాలు అయాయి. మొదటి సభలో పాల్గొన్న గూటాల కృష్ణమూర్తిగారు లండన్ నివాసి. చాలాకాలంగా బ్రిటిష్ లైబ్రరీతో సంబంధం ఉన్నవారు. ఆయన ఆనాటి సభలో ఉపన్యసిస్తూ ఇలా ఒక ప్రక్రియకు లైబ్రరీ ఏర్పడటం ప్రపంచం మొత్తంమీద ఇదే ప్రప్రథమం అన్నారు. రామారావు గారి అవిరామ కృషితో వందలాది మంది సాహిత్య సేకరణకర్తలు కథాసంపుటాలూ, సంకలనాలూ, పత్రికల మూలాలు గాని, ఫొటో నకళ్లు గాని సమ కూర్చారు.

2014 సెప్టెంబర్ నాటికి రమారమీ 900 పత్రికల వివరాలు, 3000కి పైగా కథాసంపు టాలూ, సంకలనాలూ కథానిలయం సేకరించగలిగింది. వీటితోబాటు దాదాపు 1000 మంది రచయితలు తమ వివరాలను, తమ కథల నకళ్లను (దొరికిన వాటిని) అందించారు. ఇవికాక ఈ కథల కాల నేపథ్యాన్నీ సమాజ నేపథ్యాన్నీ అధ్యయనం చేసేందుకు వీలుగా ఆత్మకథలు, జీవిత కథలు, సామాజిక చరిత్రలు, ఉద్యమ చరిత్రలు కూడా సేకరించబడుతున్నాయి. ఆయా కథలు వెలువడిన వెంబడే వచ్చిన స్పందనలు, ఆ మీదట విమర్శకుల తూనికలు వగైరా సమాచా రమంతా పోగుచేయటానికి కృషి జరుగుతోంది.

దీనికి తోడుగా రచయితల గొంతులను, ఛాయాచిత్రాలను, జీవిత వివరాలను కూడా సేకరించి భద్రపరచాలని ఆలోచన ఉంది. ఈ పనులు కూడా మొదలయాయి ఇదంతా క్రోడీకరణ జరిగింది. ఇక్కడ ఏముందో సాహిత్య జీవులకు అందించే ప్రయత్నంలో కథానిలయం వెబ్‌సైట్ ఏర్పడింది.

నాటక నవనీత నాగభూషణ శర్మ

ఆచార్య మొదలి నాగభూషణ శర్మ నిత్యం ఎగుస్తున్న నాటక తరంగం. రంగస్థలానికి అంకితమై న దంపతులు వారు. కేవలం మెట్రిక్ విద్య దశలో ఉన్న యువతిని పెళ్లి చేసుకోవలసిన పరిస్థితిలో, వీరు, మెట్రిక్ పాస్ అయినందాకా మనం కాపురం చేయ కుండా ఉందామా అని అడగడం, ఆలా మెట్రిక్ పాసు అయిన మహిళా, వారి శ్రీమతిగా కాపురానికి వచ్చి, వీరి స్నేహం, సన్నిహిత్యంలో బి.యే. ఏం.ఏ. పి.హెచ్.డి , బి.ఎడ్ చేయడం జరిగిందని, తొమ్మిది రోజుల కిందట, వారు తెనాలిలో, అప్పాజోశ్యుల విష్ణుభొట్ల ఫౌండేషన్ వారి జీవిత కాల సాఫల్య పురస్కారం అందుకుంటూ, సరస్వతి గారి గురించి వారు చెప్పిన మాటలు, వారి ప్రాణ మూలాల్లోంచి వచ్చాయి. కుటుంబ సభ్యులు, సన్నిహిత మిత్రులు 'మాట్లాడవద్దు' అంటున్నా, వారు పన్నెండు నిమిషాలకి మించి ఆ సన్మాన స్వీకార సభలో మాట్లాడారు. సన్మాన సభలో గౌరవ మాలతో అలంకరిస్తూ, 'ఇరవై ఏడున తెనాలి మళ్ళీ వస్తున్నాను, మీతో ప్రపంచ నాటక రంగం గురించి మాట్లాడాలి' అంటే, అలాగే అని అంగీకరించిన సహృదయులు ఆచార్య మొదలి నాగభూషణ శర్మ.

నాటక రంగ ప్రదర్శనా మెళకువలు గురించి నైపుణ్యం సముపార్జించడం, ఒక నిత్య కృత్యంగా, ప్రాచ్య, పాశ్చాత్య పద్ధతుల్లో, పరిశీలన, ప్రయోగమూ శర్మగారి తీరు. వీరికి జరిగిన సన్మాన సభలో శిష్యుడు, తనికెళ్ళ భరణి, ఈ అవార్డ్ నిజానికి, ఒక్క మొదలి నాగ భూషణ శర్మగారికే కాదు, ఇది నాటక ప్రయోక్త త్రయం అని మనం తెలుగులో చెప్పుకో వాలసిన చాట్ల శ్రీరాములు, రాజారాం, మొదలి నాగ భూషణ శర్మలకు చెందుతుంది అన్నప్పుడు, మొదట చప్పట్లు కొట్టింది శర్మ గారే. తెనాలి చేసుకున్న పూర్వ పుణ్యరాశిలో భాగమే, వారిని సంక్రాంతికి వారం రోజుల ముందరే, నిండు సభలో గౌరవించు కోగలగడం. నాటక క్రమశిక్షణలో ఉన్నతమైన ప్రమా ణము తనకూ, తన నటీ నటులకు విధించే వ్యక్తిగా, మొదలి వారు నాటక చక్రం మీద కుమ్మరి సారె మీంచి బొమ్మలు తీసినట్టు, పాత్రలను తీశారు. దర్శ కుడిని, దేశికుడు అని పూర్వ కాలంలో వ్యవహరిం చేవారు అని "నూరేళ్ళ తెలుగు నాటక రంగం" అని తాను సంపాదకత్వం వహించిన సంకలనంలో వారు అన్నారు.

తెనాలి సభలో, వారి పాద ధూళి శిరసున ధరించి, వారికి వినయ పూర్వకంగా సత్కారం చేసి న, అజోవిభో నిర్వాహకులు , పెద్దల పట్ల జాతికి ఉండాల్సిన పరమ గౌరవం ఎలా ఉండాలో చూపా రు. నాగభూషణ శర్మ గారు అందగాడు, ఎంత అందగాడు అంటే, వారు చిన్నప్పుడు కన్యాశుల్కంలో మధురవాణి పాత్ర వేసే వారు. ఇంకా భరణి చెప్పి న రహస్యం ఒకటి ఉన్నది. అది తెనాలి విన్నది. ఇక తెలుగు జనాలు వినాలి. అది శర్మగారిని, ఈ నట నా శాఖ విద్యార్థులంతా ఇలుచుకునే పేరు, "మోనా లిసా" !. ఒక శిష్యుడు, తన గురువు జీవిత సాఫల్య పురస్కార సభలో, ఈ విషయ నివేదనం చేయడం, ఏ సమాజంలోనైనా అరుదైన సంగతే. తాను రాసి న నాటకాలకు తానే దర్శకత్వం వహించిన అరు దైన నాటక కళా నిపుణునిగా వీరిని గుర్తిస్తూ, 'రాజా ఈడిపస్' నాటకం గురించి ఈ సభల్లో జరి గిన ప్రస్తావనలు విలువైనవని, వేల ఏళ్ల కిందటి ఈ నాటకాన్ని, తాను తెలుగు అనువాదం చేయడమే కాకుండా, ఎలా తెలుగు తెర పై రక్తి కట్టించారో,



మెట్లు మెట్లు గా స్టేజి నిర్మాణం, ఎలా ఈ నాటకం కోసం ప్రత్యేకంగా వాడుకున్నారో, గుర్తు ఉండిపో యేలా ఉదయం మాట్లాడిన ప్రముఖ ప్రయోక్త డి.ఎస్.ఎన్ మూర్తి (వీరు కాళీపట్నం రామారావు గారి 'చావు కథానిక'ను, ఆధునికంగా రంగస్థలిని నాలుగు భాగాలుగా, ప్రదర్శించిన ధీశాలి) వంటి పెద్దలు చెప్పారు. సంస్కృత, తెలుగు, ఆంగ్ల నాటక ప్రదర్శనా పరిణామ చరిత్ర పట్ల నాగ భూషణ శర్మ గారి విషయ అవగాహన, ఆచరణ లోనికి, ఈ మెలకువలను తీసుకువచ్చే పట్టుదల, బహుశా వారిని, సమకాలీన భారతీయ నాటకరంగంలో, అగ్రశ్రేణిలో ఉంచుతాయి.

కృష్ణమ్మ ఒడిలో సాహిత్య సవ్వడులు

స్వాతంత్ర్య పోరాటం ఒక మహాసముద్రం. దీన్ని ఒక చిన్న గ్రామం కథా ప్రదేశంగా చెప్పగలమా?

అవును. ఈ టెక్నిక్ తులసీ దాస కృత హనుమత్ స్తోత్రంలో చూస్తాము. "గోష్పదీ కృత వారాశిమ్ మశకీకృత రాక్షసం రామాయణ మహామాలా రత్నం వందే అనిలా త్మజమ్" కింద లైన్ లో పెద్దగా కవిత్వం లేదు, రామాయణం అనే మహామాలలో హనుమ రత్నం వంటి వాడు అనే ప్రశస్తి తప్ప. అయితే మొదటి లైన్ మాత్రం కవిత్వమే ఆయన తన సీతాన్వేషణా వేశంలో, సముద్రాన్ని ఆవు గిట్టంత చేసి వేసా డట. అలాగే బృహదాకారులైన రాక్షసులను దోమలంతగా చూసాడట.

అలా భారత దేశ సువిశాల స్వాతంత్ర్యోద్యమం, సంకేతాత్మకంగా ఒక చిన్న గ్రామంలో చూపగలిగితే అది గొప్ప రచన అవుతుంది. అలా చారిత్రక క్రమంలో పాత్రలను కదిల్చి, కథ చెప్పిన కళా కౌశలం మనం మహీధర రామ మోహనరావు గారి "కొల్లాయిగట్టితేనేమి" నవలలో చూస్తాము. 1960లలో రాసిన ఈ నవల, నిజానికి నలభై ఏళ్ళు ముందరకు వెళ్లి రాసినది. 1920–21 సంవత్సరాలలో భారత స్వాతంత్ర్య పోరాటంలో ఏం జరిగిందో, అది ఈ నవలకి గల చారిత్రిక పరిమితి. అది దాటి కథ కానీ, ఘట్టాలు కానీ కట్టు తప్పిపోయే అవకాశం లేదు. అలాంటి కట్టుబాటు తనపై విధించుకుని, దాన్ని పాటించిన నవలాకారులు మహీధర.

గోదావరి లంకల శ్రోత్రియ పల్లెల్లోకి, స్వాతంత్ర్య పోరాటం అడుగు పెట్టింది రామనాథం వంటి యువకుల ద్వారా. అంతకుముందర ఆ పల్లెలు అటువంటి సాంఘిక మార్పులు ఎరుగనివి కావు. బ్రహ్మసమాజ ప్రభావాలు, అక్కడి పల్లెల్లో ఉన్నాయి. బ్రహ్మసమాజ నిర్దేశిత సాధికార లక్ష్యాల్లో ఆడపిల్లల చదువు కూడా ఒకటి.

అయితే ఇంగ్లీష్ చదువులు మగ పిల్లలకే పనికి రావు అనే చాంధస వాతావరణంలో ఇంక ఆడపిల్లలు చదివితే? దీన్ని కూడా నవల పూర్వ కాల కథనంలోనే జోడిస్తారు రచయిత. స్వరాజ్యం , అబ్బాయి నాయుడు గారి కుమార్తె. ఈ మధ్యతరగతి రైతు, బ్రహ్మసమాజీకుడై, తన కూతుర్ని చదువులకి పంపిస్తాడు. తన ఉదార వర్తనం వల్ల ఉన్న స్తోమతు కోల్పోయి దురదృష్టం వల్ల చూపు కోల్పోతాడు. ఇదంతా, ఆయన ధర్మ సంకరంచేసిన ఫలితంగా ఆ గ్రామాల్లో సంప్రదాయ దృష్టి గల వర్గాలు, ఏ కులమైనా సరే, ఆయన చేతులారా చేసుకున్నాడు అన్నది చెప్తూ ఉంటారు.

అలా నవలలో, కొంత సంబంధిత గతం ఉన్నది. అది ప్రస్తావితం అవుతుంది, పాత్రల మాటల్లో తప్ప, కథలోనికి రాదు. కథకి చాలా పరిమితమైన వర్తమానం ఉన్నది. అయితే అది చాలా భావాందోళనలను గర్భస్తంగా గలది. ఈ భిన్న స్తరాల్లో కథని మెలకువతో నడపడమే, సహజత్వానికి దగ్గరగా రచయిత కథనాన్ని ఉంచింది. ఏ సంప్రదాయమైనా ప్రశ్నిస్తే, తప్పక ఆలోచనలో పడుతుందని, చారిత్రక దృష్టి, ఆధునిక స్పృహ, తర్క చింతన గల రచయిత నమ్మినా, అది ఉపన్యాసాలు, మహా సంఘటనలు గా కాక, ఒక చిన్న గ్రామానికి తగు స్థాయిలోనే ఉండడం, కథ యొక్క విశ్వసనీయతని పెంచుతుంది.

కేవలం పది నెలల కాలంలో జరిగిన కథ, అప్పటి దేశ కాల కాన్వాసులో, మహీధర వారు పాటించిన కళాత్మక సంయమనం (ఆర్టిస్టిక్ రిస్ట్రేయింట్) రాచమల్లు రామచంద్రా రెడ్డి వంటి విమర్శకుల మన్ననలు పొందింది. జార్జ్ లూకాస్ "ది హిస్టారికల్ నావెల్" (1963) లో ప్రతిపాదించిన సూత్రాల అనుసారంగా తాను ఈ నవలను అధ్యయనం చేసి చారిత్రక నవలగా ఎన్నిక చేస్తున్న సంగతి రా.రా. చెప్పారు.

జాతీయ సంస్కృతి అవగాహన ఎలా భారతీయ విప్లవకారులకు అవసరమో చెప్పడానికే నేనీ నవల మార్క్సియన్ సూత్రాల కళాభిజ్ఞతతో రాశాను అని మహీధర వివరించారు. అటువంటి విశేష మైన ఈ నవల 1969లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ అవార్డ్ పొందింది. ఈ నవల లోని కళాత్మక విలువలు, దేశ కాలాత్మక క్రమశిక్షణ, కల్పనా సంపన్నత, సరళ కథన గమనమూ, వీటిని, సాహిత్యంలో జాతీయ చైతన్యం సాధనలో ఎలా చూడాలో వివరించేలా నా విశ్లేషణ ప్రసంగం సాగింది.

(గాంధీజీ 150, మహీధర రామ మోహన రావు గారి 110 వ జయంతి, 70 ఏళ్ల రిపబ్లిక్, ఈ నవలకి ఆం . ప్ర. సాహిత్య అకాడెమీ అవార్డ్ వచ్చి 50 ఏళ్లు ఉత్కృష్ట సందర్భంలో విజయవాడలో సాయి పాపినేని నిర్వహణలో, విజయవాడలో, కృష్ణా నదీ నౌకావిహార సాహిత్య ప్రసంగంగా 26.1.2019 సాయంత్రం ఈ సభ జరిగింది).

ప్రత్యేక పాటల మాల్గడి శుభ

నవరసాలు మిళితమైన సినిమా సంగీతంలో ప్రత్యేకమైన గాత్ర ధర్మంతో ప్రత్యేకమైన గీతాలు పాడే గాయని మాల్గడి శుభ. గమ్మత్తైన గొంతుతో, పదాల విరుపుతో తనకంటూ అభిమానుల్ని సంపాదించుకున్నారీమె. శుభా రాజామణి అంటే ఈమె ఎవరా అనుకుంటాం కానీ 'మాల్గడి శుభ' అనగానే ఆమె రూపంతో పాటు హుషారు కూడా శ్రోతల్లో కనిపిస్తుంది. ఈమె పుట్టింది ముంబయి. పెరిగింది ఢిల్లీ. తన గాత్రానికి తనే పెద్ద అభిమాని అని చెప్పుకునే శుభ చిన్నప్పుడు బాత్‌రూమ్ సింగర్‌ని అంటారు. ఉషా ఉతప్ ని రోల్ మోడల్‌గా తీసుకున్న ఈమె, కిషోర్ కుమార్ పాటలకి గొప్ప అభిమాని. పాప్ మ్యూజిక్‌నే ఇష్టపడే శుభ, మొదట్లో శాస్త్రీయ సంగీతాన్ని అస్సలు ఇష్టపడేవారు కాదు. తల్లి బలవంతంగా సంగీత తరగతులకు పంపిన దగ్గర్నుండి అందులోని మాధుర్యాన్ని చవి చూసి, అప్పటి నుండి ఆ సంగీతాన్ని వదిలిపెట్టలేదు. ఆమెకు సంగీతమంటే ఓ పాషన్, పాడటమంటే వల్లమాలిన అభిమానం. ఎలాంటి సంగీతం విన్నా ఉత్సాహం వస్తుందంటారు శుభ. శుభ పదమూడేళ్ళ వయసులో జింగిల్స్ బాగా పాడేవారు. ఆ సమయంలో ఆమె పాడిన జింగిల్స్ విన్న ఫ్యామిలీ ఫ్రెండ్ న్యూస్ ఛానల్‌లో పాడించారు.

శుభ చెన్నై వచ్చిన మొదట్లో ఎ.ఆర్.రహమాన్, విజి మానియేల్ దగ్గర ఓకల్స్, జింగిల్స్ పాడారు. విజి మానియేల్ ద్వారా ఇళయరాజా దగ్గర, అదే సమయంలో రాజ్–కోటి దగ్గర కూడా జింగిల్స్ పాడారు. అలా దగ్గర దగ్గర 26 భాషల్లో జింగిల్స్ పాడారు.

ఇళయరాజా సంగీత దర్శకత్వం వహించిన 'నదోది తేంద్రల్' చిత్రం ద్వారా సినిమా రంగంలోకి అడుగు పెట్టిన శుభకి, ఎ.ఆర్. రెహమాన్ తొలి ప్రైవేట్ ఆల్బమ్ 'సెట్ మి ఫ్రీ' (దీన్నే శుభ సెట్ మీ ఫ్రీ అని కూడా అంటారు)లోని అన్ని పాటలు పాడే అవకాశం వచ్చింది. లోకల్ లేబుల్ తో రిలీజ్ అయిన ఈ ఆల్బమ్‌కి అప్పట్లో గుర్తింపు లభించలేదు. ఇదే ఆల్బమ్ తిరిగి 1996లో రిలీజ్ అయ్యి బాగా ప్రాచుర్యం పొందింది.

రాజ్–కోటి స్వర కల్పనలో వచ్చిన "మాల్‌గడి యెక్కి గోల్‌కొండ చూడవచ్చెనా (అతిరథుడు)" పాట




ద్వారా ఈమె ఇంటి పేరు 'మాల్గడి'గా మారిపోయింది. విలక్షణమైన గొంతే ఆమెకు ప్రత్యేకత తెచ్చి పెట్టింది. రాజ్ కోటి స్వరపరిచిన శుభ పాడిన 'చిక్ పక్ చిక్ బమ్' అనే తెలుగు ప్రైవేట్ ఆల్బమ్ పది లక్షల కాపీలు అమ్ముడు పోయాయంటే ఒక రకంగా ఆ సమయంలో అదంతా ఆమె గాత్రానికున్న క్రేజే.

సాధారణంగా ఇప్పుడు వచ్చే సినిమాల్లో జింగిల్స్‌లో పదాల స్పష్టత కనిపించదు, వినిపించదు. కానీ మాల్గడి శుభ పాడిన ఏ జింగిల్ విన్నా పదాల స్పష్టత కనిపిస్తుంది.

'రక్షణ' లో "నీకు నాకు ఉన్న లింకు", 'నిన్నే పెళ్ళాడతా'లో "నామొగుడు రాంప్యారీ", 'తపస్సు'లో "ఊగదు రాగం శూన్యంలో వెలగదు గగనం గ్రహణంలో", 'చత్రపతి'లో "మన్నెలా తింటివిరా కృష్ణా", 'కొండపల్లి రాజా'లో "సింగరాయ కొండ కాడా ఆడ దిబ్బ కాడ", 'జంటిల్‌మెన్'లో "ముదినేపల్లి మడిచేలో ముద్దుగుమ్మ", గోకులంలో సీత'లో "హే పాప దిల్ దేదే పాప" వంటి పాటలతో శ్రోతల మనసుల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. 'అత్తారింటికి దారేది' చిత్రంలో "ఇట్స్ టైం టు పార్టీ" పాటతో చాలా ఏళ్ళ తర్వాత తిరిగి తెలుగులో తన గొంతుని వినిపించారు శుభ.

పెళ్ళయ్యాక శుభా సురేష్ కైలాష్‌గా మారిన ఈమె మాటల్లో ఆధ్యాత్మిక భావాలు మెండుగా ఉన్నా, అదే మోతాదులో శాస్త్రీయ ఆలోచనలు కూడా వినిపిస్తాయి.



వేటూరి వైభవం

అందమా నీపేరేమిటి

వేటూరి కవిత్వానికి ఒక ఉత్తమ ఉదాహరణ "అల్లరి ప్రియుడు" సినిమాలోని "అందమా నీ పేరేమిటి" అనే పాట. ఇది "రాఘవేంద్రుని" సినిమా కాబట్టి వేటూరి ప్రత్యేక శ్రద్ధతో రాసిన పాట (వాళ్ళిద్దరి జోడీ గొప్ప ది మరి!). సినిమా సందర్భంలో ఒక కవయిత్రి రాసిన కవితని హీరో పాటగా పాడతాడు. కాబట్టి వేటూరికి చాలా స్వతంత్రం దొరికింది అంశం, భాషా, భావం, శైలీ మొదలైన విషయాల్లో.వేటూరి ఎంచుకున్న అంశం "అందం". ఒక అమ్మాయి అందాన్ని సంగీత పరంగా, సాహిత్య పరంగా ఎంత బాగా వేటూరి వర్ణించాడో చూద్దాం.

అమ్మాయి అందాన్ని హంపి శిల్పంతోనూ, బాపు బొమ్మతోనూ పోల్చడం మామూలే. అయితే అందం పేరేమిటి అని అడిగి, తన పేరు ఏ హంపి శిల్పమో, బాపు చిత్రమో అయ్యి ఉంటుంది అనుకోవడం నవ్యత. అంటే పాత విషయానికే కవితాత్మకమైన కొత్త భావన ఇవ్వడం. అలాగే "ఓ పరువమా, నీ ఊరు ఏమిటి?" అని అడగడం కూడా. దానికి సమాధానం – "ఏ కృష్ణుని మథురా నగరమో, కృష్ణాసాగర కెరటమో!". "కృష్ణా సాగరం" అంటే "కృష్ణా నది" అనుకుంటే, ఆ నదీ కెరటాలతో పరువాన్ని పోల్చడం సబబే! "కృష్ణా సాగరం" అంటే "కృష్ణుని భక్తి సాగరం" అనుకుంటే, అందులో ఉవ్వెత్తున ఎగిసిపడే ఓ సుందర కెరటంగా పరువాన్ని వర్ణించడమూ సరిపోతుంది. ఈ పోలికలో జయదేవుని మధుర భక్తి కీర్తనలు పరోక్షంగా ప్రస్తావించడమూ ఉండి ఉండొచ్చు. తను మహాకవి రవీంద్రుడు ఊహించిన భావమా? ఏ భావమైతే "గీతాంజలి" కావ్యమై, రవీంద్ర సంగీతమై విరిసిందో, ఆ అమ్మాయిని చూడగానే ఆ భావం కలిగి, వెన్నెల నిండిన గగనం చూసిన అనుభూతి కలుగుతోంది. ఇక్కడ వేటూరి చేసిన కొన్ని ప్రయోగాలు గమనించదగినవి "ఎండ తాకని పండు వెన్నెల గగనం" వెన్నెలున్నప్పుడు ఎండ ఉండదు, ఎండ ఉన్నప్పుడు వెన్నెల ఉండదు. దీనినే వేటూరి కొత్త కోణం నుంచి చూసి "ఎండ తాకని వెన్నెల" అంటాడు. "ఎండ కన్ను సోకని సుకుమారి" అంటూ ఉంటాం కదా, అలాగ! ముద్దొచ్చే ప్రయోగం ఇది.

"కన్నుల్లోకి వెన్నెల గగనం ఒలకడం" వెన్నెల కళ్ళలోకి "ఒలికింది" అట! ఎంత అందమైన భావన!

ఎంకి పాటల రాగమే గోదారి అలలపై నిదురించె
మూగబోయిన రాగమాలిక ముసిరెనిపుడు నా గొంతున

నండూరి వారి ఎంకి పాటల రాగాలు ఏమయ్యాయ్? బహుశా గోదారి అలల ఊయల జోలలో ఆదమరిచి నిదురిస్తున్నాయి ఏమో! నిదురించిన ఆ రాగాలని కదిపి, మేలుకొలిపి, అబ్బాయి గొంతులో పాటగా బయటకి రప్పించిన ఆ అమ్మాయి అందం ఎంత అద్భుతం!

"గొంతులో రాగమాలిక ముసిరింది" అనడం కవియొక్క అద్భుతమయిన భావన. సంగీతమా, నీ నింగిలో

విరిసిన స్వరములే ఏడుగా, వినబడు హరివిల్లెక్కడ? తెలుపుమా ఆ అమ్మాయి "సంగీత గగనం" అనుకుంటే, మరి ఆ నింగిలో ఏడు స్వరాలుగా విరిసిన హరివిల్లు ఎక్కడో? ఈ ప్రశ్నలో కొంచెం చిలిపితనం తొంగి చూస్తుంది. "వినబడు హరివిల్లెక్కడ" అని పాడినప్పుడు బాలు గొంతులోని చిరునవ్వు దీనికి సాక్ష్యం.



మామూలుగా అయితే హరివిల్లు కనిపిస్తుంది. కానీ ఇది సంగీత గగనం కాబట్టి, ఇక్కడ "హరివిల్లు వినిపిస్తుంది"! ఇలాటి ప్రయోగాలు వేటూరికే సాధ్యం. దటీజ్ వేటూరి!

ఓ కావ్యమా, నీ తోటలో
నవరస పోషణే గాలిగా, నవ్విన పూలే మాలగా
పూజకే సాధ్యమా? తెలుపుమా

ఆ అమ్మాయి కావ్యాలు పూసే తోట. తను ఆ అమ్మాయి అందాన్ని పూజించే భక్తుడు. నవరసాలు కురిపించే ఆ అమ్మాయి కళలే ఆ తోటలో "పిల్ల"గాలులు అట. తోటలో పువ్వులన్నీ ఆ అమ్మాయి నవ్వులట! ఆ పువ్వులతోనే తను పూజిస్తున్నాడు కూడానూ!! పైగా "పూజించడానికి అనుమతివ్వవూ?" అంటూ వేడుకోవడం ఒకటీ!ఈ పాటలో వర్ణించిన "అందం", మనసుని "పులకింపజేసే" అందం. తనువుని "పలికింపజేసే" అందం కాదు. ఒక్కసారి పాటని ఆసాంతం చదవండి. ఒక అందమైన అనుభూతి మనసుకి కలుగుతుంది. అప్పుడు వేటూరి కూడా పదహారేళ్ళ కన్నెపిల్లలా నవ్వుతూ కనిపిస్తాడు! ఆ నవ్వు పేరు "తెలుగు", ఆ కలం ఊరు "వెలుగు"!




మిస్ ఆసియా 2019 పోటీల్లో భారతదేశానికి చెందిన కుమారి మంగళ ప్రధమ బహుమతి సాధించారు. న్యూఢిల్లీలో జరిగిన ఈ కార్యక్రమంలో మిస్టర్ ఆసియా పోటీలు కూడా నిర్వహించారు. మిస్టర్ ఇండియాగా పి.జె. భావన్ నిలిచారు. కార్యక్రమంలో ఎంపీ మీనాక్షి లేఖి హాజరు కాగ ముఖ్యఅతిథిగా హిల్స్ వాలీ ఛాంపియన్ షిప్ ఛైర్మన్ నాగేశ్వరరావు విచ్చేశారు. ఐబీబీఎఫ్ కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

"ప్రపంచ క్యాన్సర్ డే" సందర్భంగా బీచ్ వాక్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : "ప్రపంచ క్యాన్సర్ డే" సందర్భంగా ఈ నెల నాల్గోతేదీ సోమవారం మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ తన సామాజిక బాధ్యతగా కేన్సర్‌పై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజల్లో మరింత చైతన్యం తీసుకువచ్చేందుకు వీలుగా ఆదివారం ఉదయం ఆర్కే బీచ్ నుండి వైఎంసీఏ వరకు అవగాహనా నడక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మానవ వనరులశాఖామంత్రి గంటా శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళీకృష్ణ, ఇండియన్ డెంటల్ అసోసియేషన్(ఐడీఏ), కాన్ఫెరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సీఐఐ), ఇండియన్ ఉమన్ నెట్వర్క్(ఐడబ్ల్యుఎన్), యంగ్ ఇండియన్ (వైఐ), 5– ఎఎం.క్లబ్, పలు నర్సింగ్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



విశాఖ దక్షిణ నియోజక వర్గం సమన్వయకర్త డాక్టర్ పీవీ రమణ మూర్తి ఆధ్వర్యంలో ద్వారకా నగర్ కళా ఆసుపత్రి లో మెగా మెడికల్ క్యాంప్ ఈరోజు నిర్వహించారు. రోగులకు అవసరమైన వైద్య పరీక్షల చేసి మందులు అందజేశారు .
-న్యూస్‌లీడర్, విశాఖపట్నం




గంపల గిరిధర్ ఆధ్వర్యంలో

'జనసేన'లో చేరిన యువకులు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : దక్షిణ నియోజక వర్గంలోని 24 వ వార్డుకు చెందిన పలువురు యువకులు జనసేన రాష్ట్ర కో కన్వీనర్, నియోజకవర్గ నాయకులు గంపల గిరిధర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా యువకులకు పార్టీ కండువా కప్పి జనసేన పార్టీలోకి గిరిధర్ సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా గంపల గిరిధర్ మాట్లాడుతూ పవన్ స్థాపించిన జనసేనకు యువత బ్రహ్మారథం పడుతున్నదన్నారు. జనసేన సిద్ధాంతాలు, పవన్ కల్యాణ్ ఆశయాలకు ప్రజలంతా ఆకర్షితులవుతున్నారని, అత్యధిక శాతం మంది యువకులు, మహిళలు పార్టీలోకి వచ్చి చేరుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయాలు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, రాష్ట్ర ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే పవన్ వంటి డైనమిక్ నాయకుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావల్సిన ఆవశ్యకతను అందరూ గుర్తించారన్నారు. అనతి కాలంలోనే రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లోను జనసేన పార్టీకి మంచి ఆదరణ లభిస్తోందని, మరింత బలోపేతం అయిందన్నారు.

అధికారంలోకి వస్తే ప్రజలకు ఎలాంటి మేలైన కార్యక్రమాలు చేపడతామో పార్టీ అధినేత పవన్ కల్యాణ్ డాక్యుమెంటరీ మేన్‌ఫేస్టోలో స్పష్టంగా పేర్కొన్నారని, అన్ని వర్గాల ప్రజలకు ఆయా పథకాలు లబ్ధిచేకూర్చుతా యన్నారు. రానున్నఎన్నికల్లో జనసేన అభ్యర్థులు గెలుపు ఖాయమని, రాష్ట్రంలో జనసేన అధికారం రాబోతోందని గిరిధర్ జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శతవసంతాల సంగీత కళాశాల ఉత్సవాలు




విజయనగరం, న్యూస్‌లీడర్ : విజయ నగరం మహారాజా కోట నుండి వైభవోపేతంగా శోభాయాత్ర ప్రారంభమైంది. విజయనగరం ఎంపీ పూసపాటి అశోక్ గజపతిరాజు జెండా ఊపి ప్రారంభించారు. దక్షిణాన వెలసిన మొత్త మొదటి సంగీత కళాశాల గా పేరుగాంచిన ఈ సంగీత కళాశాల శత జయంతి ఉత్సవాలతో పట్టణమంతా శోభాయమానంగా రూపుదిద్దుకుంది.








ఎస్.ఎఫ్.ఎస్. స్కూల్‌లో శాస్త్రీయ విజ్ఞాన వికాస దృశ్యాలు

జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శిగా

గంట్ల శ్రీనుబాబు

నియామక ఉత్తర్వులు జారీ.. పలువురు హర్షం

ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా ఆరోసారి ఎన్నిక



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : జాతీయ జర్నలిస్టుల సంఘం(ఎన్ఏజె) కార్యదర్శిగా విశాఖపట్నంకు చెందిన గంట్ల శ్రీనుబాబును నియమిస్తూ సంఘం జాతీయ అధ్యక్షులు (న్యూఢిల్లీ) ఎస్.కె.పాండే ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులుగా గంట్ల శ్రీనుబాబు ప్రస్తుతం కీలకపదవుల్లో కొనసాగుతున్నారు. ఇంకా అనేక జర్నలిస్టుల, ఇతర స్వచ్ఛందసంస్థలు, ఆలయాలకు గౌరవ అధ్యక్షులుగా వ్యవహరిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే జాతీయ స్థాయిలో సేవలందించాలనే సంకల్పంతోనే శ్రీనుబాబును ఎన్ ఏజె కార్యదర్శిగా నియమించినట్లు అధ్యక్షులు ఎస్.కె.పాండే ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో కృషి చేయాలని ఈ సందర్భంగా శ్రీనుబాబుకు సూచించారు. ఈ మేరకు జాతీయ సంఘం జారీ చేసిన ఉత్తర్వులను ఆదివారం విశాఖ అర్బన్ యూనిట్ ఫెడరేషన్ అధ్యక్షులు పి.నారాయణ్ చేతులు మీదుగా శ్రీనుబాబుకు అందజేశారు. ఇదిలా ఉండగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా మరోసారి శ్రీనుబాబును నియమిస్తూ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గం ఇటీవలే ప్రకటించింది. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామన్నారు. అందరి సహకారంతోనే అనేక కార్యక్రమాలు విజయవంతం చేయగలుగుతున్నా మన్నారు. తనను నియమించిన జాతీయ సంఘానికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. తాజాగా ఆరోసారి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులు కావడం జరిగిందని శ్రీనుబాబు చెప్పారు. శ్రీనుబాబు నియామకం పట్ల విశాఖకు చెందిన పలువురు జర్నలిస్టులు అభినందనలు తెలియజేశారు.

ప్రేమకు అనేక రూపాలు



రెజినా కసాండ్రాకు ఈమధ్య తెలుగులో సినిమాలు తగ్గాయి. రెజినా చివరిగా నటించిన తెలుగు సినిమా 'అ!' 2017 లో విడుదలైంది. అప్పటినుండి తమిళంపై ఎక్కువగా ఫోకస్ చేస్తున్న ఈ చెన్నై బ్యూటీ తాజాగా 'ఏక్ లడకికో దేఖా తో ఐసా లగా' సినిమాతో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చి అందరినీ తన పాత్రతో సర్ ప్రైజ్ చేసింది. మహిళా దర్శకురాలు షెల్లీ చోప్రా ధార్ రూపొందించిన ఈ చిత్రం థీమ్ లెస్బియన్ లవ్. ఈ బోల్డ్ సినిమాలో సోనమ్ కపూర్ – రెజీనాలు ప్రేమికులుగా కనిపించారు. ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ సందర్భంగా రెజీనా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సినిమా కాన్సెప్ట్‌పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. ఈ చిత్రం సెన్సిటివ్ సబ్జెక్ట్ కదా.. సెక్షన్ 377 అంశంపై రూపొందింది.. ఆడియన్స్‌ను ఎలా కన్విన్స్ చేస్తారు అని అడిగితే "కాలం మారింది. మన చుట్టూ జరిగేవి ప్రజలు గమనిస్తున్నారు. క్రమంగా అన్ని విషయాలను వారు అంగీకరిస్తున్నారు. ప్రేమకు చాలా రూపాలున్నాయి. ప్రేమ ఇలానే ఉండాలని ఎవరూ బంధనాలు విధించలేరు.. అలాంటి కట్టుబాట్లు నెమ్మదిగా తొలగిపోతున్నాయి" అని చెప్పింది. అంతే కాదు.. లెస్బియన్ లవ్ గురించి మాట్లాడుతున్నారని.. ప్రజల్లో అవగాహన పెరుగుతోందని. కాలంలో మార్పు వస్తోంది కాబట్టి ఇలాంటివాటిని ఒప్పుకోక తప్పదని తెలిపింది. ఈ సినిమాలో లెస్బియన్ పాత్ర చేసే సమయంలో తనకేమీ ఇబ్బందిగా అనిపించలేదని క్లారిటీ ఇచ్చింది. తనకు కొంతమంది హోమోసెక్సువల్ ఫ్రెండ్స్ ఉన్నారని.. వారిపట్ల తనకు ఎలాంటి వ్యతిరేకత లేదని.. ఆర్ద్రత ఉందని తెలిపింది. మోరల్ పోలిసింగ్ లాంటివి పక్కనపెట్టి వారిమానాన వారిని బ్రతకనివ్వడం మంచిదని చెప్పింది.




మన్యంలో పెరిగిన చలి మన్యంలో చలి తీవ్రత పెరిగింది రెండు రోజులుగా మంచు కూడా దట్టంగా కురుస్తుంది ఆదివారం చింతపల్లిలో 10 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదయింది లంబసింగిలో 5 కంటే తక్కువగా కనిష్ట ఉష్ణోగ్రత నమోదు అవుతుంది శీతాకాలం సీజన్ ముగిసిపోవడంతో ఆఖరి మంచు అందాలు ఆస్వాదించేందుకు పర్యాటకులు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు
-న్యూస్‌లీడర్, విశాఖపట్నం

ఏయూ విద్యార్థులకు పతకాల పంట

ఏయూ పురుషుల రోలర్ స్కేటింగ్ జట్టుకు ఆల్ ఇండియా యూనివర్శిటి స్థాయిలో పతకాలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఆంధ్రవిశ్వ విద్యాలయం పురుషులు, మహిళలు రోలర్ స్కేటింగ్ జట్టు ఆల్ ఇండియా యూనివర్శిటి స్థాయిలో ఏయూ కళాశాలల విద్యార్థులు ఫరీన్‌కు ఆర్టిస్టిక్‌లో సిల్వర్ మెడల్, విద్యార్థికి శ్రీరామ్ గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్, స్పీడీ స్కేటింగ్‌లో కళ్యాణ్‌కు సిల్వర్ మెడల్ సాధించారు. ఈ పోటీలు హర్యాణా రోహతక్ యూనివర్శిటీలో జనవరి 27 నుంచి 31 వ తేదీ వరకూ పురుషులు, మహిళలు విభాగంలో ఈపోటీలు జరిగాయి. ఈసందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను ఏయూ పరిపాలనా విభాగంలో జరిగిన కార్యక్రమంలో ఏయూ వైస్ ఛాన్సలర్ కల్నల్ ఆచార్య జి నాగేశ్వరరావు క్రీడాకారులను అభినందించారు. ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ పతకాలుతెచ్చి వర్సిటీకి జాతీయస్థాయిలో పేరు తెచ్చారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య ఎం ప్రసాదరావు, ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ డైరెక్టర్ హెడ్ ఆచార్య ఎన్ విజయమోహన్, జిల్లా స్కేటింగ్ అసోసియేషన్ ప్రతినిధి, ఏయూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టడీసర్కిల్ డైరెక్టర్ సీనియర్ ఆచార్యురాలు డాక్టర్ శోభ, ఏయూ వ్యాయామ విద్యా విభాగం ఫ్యాకల్టీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ. పల్లవి, ఉమెన్ స్కేటింగ్ కోచ్, మేనేజర్ సిహెచ్ విజయలక్ష్మి, కోచ్ కె సాయికిరణ్ పాల్గొన్నారు.

కామెడీ దిశగా కింగ్ అడుగులు



బాక్సాఫీస్ సక్సెస్ ఫార్ములా సప్త సముద్రాల ఆవల మర్రిచెట్టు తొర్రలో దాగిన చిలకలాంటిది. ఏ సినిమా హిట్టవుతుంది? ఏ సినిమా ఫట్టవుతుంది? అన్నది దిగ్గజాలే కనిపెట్టలేని సన్నివేశం ఉంది. టాలీవుడ్ కింగ్ నాగార్జున బాలీవుడ్ కింగ్ షారూక్ ఖాన్ ఇద్దరికీ ఈ విషయం గత కొంతకాలంగా అర్థమవుతూనే ఉంది. అందుకే ఇద్దరు కింగ్ లు ఈసారి ఎంతో జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. షారూక్ అంతటి ఘోర పరాజయాలు ఎదుర్కోకపోయినా తాను ఆశించిన బ్లాక్ బస్టర్లు అందుకోవడంలో కింగ్ తడబడుతూనే ఉన్నారు. అందుకే కింగ్ ఖాన్ షారూక్ మాటేమో కానీ కింగ్ నాగార్జున మాత్రం సాటి హీరోలతో పాటు విజయవంతంగా కెరీర్ బండిని నడిపించేందుకు సరికొత్త ఎత్తుగడల్ని అనుసరించడం టాలీవుడ్ లో హాట్ టాపిక్ అయ్యింది. కింగ్ ఇప్పటికే రెండు అదిరిపోయే స్క్రిప్టుల్ని ఎంచుకున్నారు. ఈ రెండిటిలో ఫన్ కి అద్భుతమైన కామెడీ టైమింగ్ కి ఆస్కారం ఉండేలా జాగ్రత్త పడుతున్నారట. ఆ మేరకు నాగార్జున స్పష్టంగా తన దర్శకరచయితలకు ఆజ్ఞలు వేశారట. అయితే అందుకు తనలో స్ఫూర్తి నింపిన సినిమా మాత్రం ఎఫ్ 2– ఫన్ ఫ్రస్టేషన్ అని చెబుతున్నారు. సంక్రాంతి బరిలో ఎఫ్ 2 సాధించిన అసాధారణ విజయం చూశాక.. కింగ్ కూడా వెంకీ దారిలోనే కామెడీ ఎంటర్ టైనర్లతో జోరు చూపించాలని భావిస్తున్నారట. కళ్యాణ్ కృష్ణ దర్శకత్వం వహించనున్న బంగార్రాజు రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించనున్న మన్మధుడు 2 రెండిటా కామెడీని పెర్ఫెక్ట్ టైమింగ్ తో సెట్ చేయాలని .. థియేటర్లలో ఆడియెన్ కడుపుబ్బా నవ్వుకుంటే బాక్సాఫీస్ వద్ద సక్సెస్ సాధ్యమేనని నాగార్జున భావిస్తున్నారట. ఎఫ్ 2 లో కాస్త ఘాటైన జోకులు ఉన్నా వాటిని ఫ్యామిలీ ఆడియెన్ బాగానే ఎంజాయ్ చేశారు. జంధ్యాల త్రివిక్రమ్ రేంజ్ క్లీన్ కామెడీలు చేయకపోయినా అనీల్ రావిపూడి రేంజు డోస్ పెంచి జోకులు వేసినా ఫర్వాలేదన్న ఆలోచన మన దర్శకులకు ఉంది. కాబట్టి కింగ్ నటించే ఆ రెండు సినిమాల్లో కామెడీ కొత్త పుంతలు తొక్కుతుందని అంతా భావిస్తున్నారు. అయితే వెంకీలానే నాగార్జునకు ఫ్యామిలీ ఆడియెన్ లో మహిళల్లో విపరీతమైన ఫాలోయింగ్ ఉంది. అందువల్ల కింగ్ ఎంతో జాగ్రత్త తీసుకోవాల్సి ఉంటుందన్నది ఓ విశ్లేషణ. 2019 దసరా 2020 సంక్రాంతి రెండు పండగల్ని క్యాచ్ చేయాలని తన సినిమాల్ని పండగ సెలవుల్లో రిలీజ్ చేసి హిట్లు కొట్టాలని కింగ్ చాలా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారట. మరోవైపు మెగాస్టార్ చిరంజీవి నటసింహా నందమూరి బాలకృష్ణ .. వరుసగా సీరియస్ మోడ్ లో భారీ చిత్రాలతో దూసుకొస్తున్న సంగతి తెలిసిందే. ఆ ఇద్దరితో పోలిస్తే వెంకీ నాగార్జున కెరీర్ ప్లాన్ డిఫరెంటుగానే ఉంది.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660909, 93485 50909**